ఆంధ్రజ్యోతి
5
ANDHRAJYOTHY

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు
జిల్లా వార్తలు
ఆదివారం 6 జూలై 2025

మాలకొండ ఆదాయం రూ. 10,24,526

వలేటివారిపాలెం, (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామికి శనివారం భక్తుల నుంచి రూ.10,24, 526 ఆదాయం లభించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ ఎస్. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అష్టోత్తరం టికెట్ల ద్వారా రూ.5,850, కుంకుమార్చన రూ.20,600, తలనీలాలు రూ. 43,100, వాహనపూజలు రూ. 4,820, ప్రత్యేకదర్శనం రూ. 2,85,200, స్థలపు రాణం పుస్తకాల విక్రయం రూ. 680, రూము అద్దెలు రూ. 34,620, కవర్లు రూ. 6 వేలు, లడ్డుప్రసాదం రూ.2,07,085, అన్నదానం రూ.4,06,511, విరాళాలు రూ.10 వేలు ఆదాయం వచ్చినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

అద్భుతాల అభయారణ్యం

పెద్దపులుల గాండ్రింపులు.. చిరుతల ఓరచూపులు... తోడేళ్లు, నక్కల దోబూచులాటలు, పాముల కొట్టే బుసలతోపాటు అనేక రకాల జంతువుల అరుపులు, పక్షుల కిలకిలరావాలు, నెమళ్ల నృత్యం శ్రీ పెనుశిల నృసింహ అభయారణ్యం సొంతం. అంతే కాదండోయ్.. ఎన్నో ఔషధ మొక్కలు కూడా ఈ అటవీ ప్రాంతంలో ఉన్నాయి. నెల్లూరు, కడప జిల్లాల పరిధిలో విస్తరించి ఉన్న ఈ అటవీ ప్రాంతంలో భారీ వృక్ష సంపద, లోయలు, గుట్టలు దర్శనమిస్తాయి. వర్షాకాలంలో ఎత్తయిన కొండల్లో నుంచి పాలవెల్లువలా కిందకు జాలువారే జలపాతం ఈ అటవీప్రాంతం సొంతం.

- నెల్లూరు (వెంకటేశ్వరపురం, ఆంధ్రజ్యోతి)

నెల్లూరు, కడప జిల్లాల పరిధిలో 1,03,085.773 హెక్టార్ల విస్తీర్ణంలో శ్రీ పెనుశిల నృసింహ అభయారణ్యం ఉన్నది. ఈ రెండు జిల్లాల పరిధిలోని గోపవరం, అట్లూరు, పోనగలూరు, చిట్వేల్, కలువాయి, అనంతసాగరం, రాపూరు మండలాల్లో అటవీ ప్రాంతం విస్తరించి ఉంది. జిల్లాలో సుమారు 40,443. 27 వేల హెక్టార్లలో అభయారణ్యం ఉంది. ఇందులో రాపూరు రేంజ్ 23,296.39 హెక్టార్లు, కండలేరు రిజర్వాయర్ ప్రాంతం 12,600 హెక్టార్లు, వెలుగొండ, ఆత్మకూరు ప్రాంతాల్లో కలుపుకొని 4546.875 హెక్టార్లు ఉంది. ఇక కడప జిల్లా పరిధిలోని ప్రొద్దుటూరు, రాజంపేట, కడప పరిధిలో 62,642.503 హెక్టార్ల అభయారణ్యం ఉన్నది.



● ఎన్నో రకాల ప్రాణులకు నెలవుగా...

సామన్యులు ఇప్పటివరకు చూడని అనేక రకాల వన్యప్రాణులు ఈ అభయారణ్యంలో ఉన్నాయి. పెద్దపులులు, చిరుతలు, జంగిల్ క్యాట్, ఫిషింగ్‌క్యాట్, లేపర్డ్‌క్యాట్, గిద్దలు, తోడు నక్కలు, అడవి పంది, చంద్రబొక్కె, సాంబర్ జింక, ముషిక జింక, స్లెండర్ లోరిస్, కృష్ణజింక, నాలుగు కొమ్ముల జింక, పాంగోలిన్, ఎలుగు బంటలు, పెద్ద ఎలుకలు, నక్కలు, కోతులు, చింపాజీలు, కొండముచ్చులు, పాములు, తాబేళ్లు, ముళ్ల పందులు, దున్నలు, నెమళ్లతో పాటు అనేక రకాల పక్షలు ఈ అటవీప్రాంతంలో ఉన్నాయి. ఇటీవల పెద్ద పులుల జాడలు ఎక్కువగా కనిపిస్తుండటంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టైగర్ కారిడార్ ఏర్పాటుకు అనుమతించాయి.





● ఔషధ వృక్ష సంపద

అభయారణ్యంలో వన్యప్రాణులతోపాటు వేలాది రకాల వృక్ష సంపద ఉంది. ప్రధానంగా టెర్మినేలియా టొమెంటోసా, అనోగైసస్ లాటిఫోలియా,మిత్రగైనా పర్విఫ్లోరా, మాధూక ఇండికా, పీటర్‌కార్పస్ మార్సుపియమ్, హార్డ్వి





పెనుశిల అభయారణ్యం.. వన్యప్రాణుల నిలయం

● లక్ష్మీనృసింహుడి ఆలయం

అభయారణ్యం మధ్యలో దాదాపు 200 ఎకరాల్లో శ్రీ పెనుసిల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఉన్నది. 1891లో అప్పటి కేంద్ర ప్రభుత్వం రిజర్వు ఫారెస్ట్‌గా గుర్తించే సమయంలోనే ఈ దేవస్థానానికి 200 ఎకరాలను కేటాయించారు. ప్రకృతి సోయగాల మధ్యలో సుందరమైన వనాల్లో ఈ ఆలయం పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకొంటున్నది. అలాగే వర్షాకాలంలో ఎత్తయిన కొండల్లో నుంచి కిందకు దూకే జలపాతం ఇటు పర్యాటకులను, అటు శ్రీవారి భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.

ఎకో సెన్సిటివ్ జోన్‌గా..



అభయారణ్యం చుట్టూ 10 కి.మీ వరకు ఎకో సెన్సిటివ్‌జోన్‌గా ఇప్పటికే ప్రకటించారు. ఈ పరిధిలో అభివృద్ధి చేసేందుకు మాస్టార్ ప్లాన్ రూపకల్పన కోసం ఇప్పటికే కేంద్రం అనుమతితో ఓ బృందం అభయారణ్యంలో పర్యటించింది. అదేవిధంగా పెంచలకోన ఆలయానికి వచ్చే భక్తులకు పర్యావరణ గురించి వివరించేలా ఎకో టూరిజం సెంటర్‌ను ఏర్పాటు చేశాము. అభయారణ్యంలో వన్యప్రాణుల కోసం నిరంతరం నీటి సరఫరా చేస్తున్నాము.

- మహబూబ్‌బాషా, డీఎఫ్‌వో

ప్లాస్టిక్ వాడకం నిషేధించాలి



అభయారణ్యం మధ్యలో పెంచలకోన దేవస్థానం ఉన్నది. ఆలయానికి వచ్చే వేలాది మంది భక్తులు రోడ్డు పొడువునా ప్లాస్టిక్ బాటిల్స్, కవర్లు వేస్తున్నారు. ఈ ప్లాస్టిక్‌ని తిని అనేక వన్యప్రాణులు ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. క్రూరమృగాలు ఆలయం పరిసరాల్లోకి రాకుండా ఉండాలంటే తప్పనిసరిగా చుట్టూ ఇనుప కంచెను ఏర్పాటు చేసుకోవాలి. ఈ రెండు విషయాలపై ఆలయ అధికారులు చర్యలు తీసుకోవాలి.

- రవీంద్రబాబు, రాపూరు రేంజర్



...కియా బైనాటా,టెక్టోనా గ్రాండిస్ చెట్లు పెరుగుతున్నాయి. వీటితో పాటు తెగుల మందుల తోట, పూల తోటలు, సీతాకోకచిలుకల పార్క్, ఔషధ మొక్కల తోట వంటి పర్యావరణ కేంద్రాలు ఉన్నాయి.

● ప్రభుత్వాల సహకారం



శ్రీ పెనుశిల నృసింహ అభయారణ్యం అభివృద్ధి కోసం ప్రతి సంవత్సరం రూ.కోటికి తగ్గకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేస్తున్నాయి. వీటితో ఇప్పటివరకు కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజం సెంటర్ అభివృద్ధి చేశారు. పర్యాటకుల కోసం అతిథిగృహాల నిర్మాణం, పర్యావరణ విద్యాకేంద్రం, చిన్నారుల కోసం పడవ ప్రయాణానికి మినీ పాండ్, వన్యప్రాణుల కోసం నీటి తొట్టెల ఏర్పాటు, అగ్ని ప్రమాదాలు జరగకుండా 25 మంది ఫైర్‌మెన్, వన్యప్రాణాల రక్షణ కోసం 10 మంది గిరిజనులతో రెండు బేస్ క్యాంపులు ఏర్పాటు చేశారు. ఇలా వన్యప్రాణల రక్షణ చర్యల్లో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు.



ఆదివారం ప్రత్యేకం

నేడు తొలి ఏకాదశి

చాతుర్మాసం ప్రారంభం ● వైష్ణవాలయాల్లో విశేష పూజలు



నెల్లూరు (సాంస్కృతికం) జూలై 5 : హిందువులకు తొలి పండుగ ఏకాదశి(ఏకాశి). ఆదివారం ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోనున్నారు. ఈ పండుగ తర్వాత నుంచే క్యాలెండర్‌లో హిందువుల పండుగలు ప్రారంభమవుతాయి. ఈ సందర్భంగా వైష్ణవాలయాల్లో విశేష పూజలు, అలంకరణలు జరుగుతాయి. ఏకాదశి నుంచే మహావిష్ణువు యోగనిద్రకు ఉపక్రమిస్తారు. అందువల్ల యోగులు, పీఠాధిపతులు ఎక్కడివారు అక్కడే చాతుర్మాస దీక్షలను చేపట్టి విష్ణు పూజలు చేస్తారు. ప్రజలు కూడా ఈ పండుగ సందర్భంగా ఉపవాసాలు ఉండి విశేష పూజలు చేస్తారు. ఆలయాల దర్శనం చేస్తారు. ఈ సందర్భంగా స్వామివారికి ఇష్టమైన నైవేద్యంగా పాలపిండిని తయారు చేస్తారు. ఈ పండుగను రైతులు భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు. వృషభన్నలకు, నాగళ్లకు, భూమాతకు పూజ చేస్తారు. అనంతరం ఏరువాక సాగిస్తారు. ఈ రోజు నుంచే వర్షరుతువు ప్రారంభం కావడంతో వాతావరణంలో మార్పులు సంభవిస్తాయి. ఈ ఏడాది తొలి ఏకాదశి తిథి శనివారం సాయంత్రం 6.58 ప్రారంభమై ఆదివారం ఉదయం 9.14గంటల వరకు ఉంటుంది. అందువల్ల ఆరోతేదీనే ఈ పండుగ జరుపుకుంటారు.



వైభవంగా తపస్సుమాను ఉత్సవం

నగరంలోని శ్రీకృష్ణ ధర్మరాజుల స్వామి ఆలయంలో శనివారం రాత్రి తపస్సుమాను ఉత్సవం వైభవంగా జరిగింది. పంచపాండవులు వేషధారణలో భక్తులు కనువిందు చేశారు.

- వివరాలు 6లో..

గరుడుడిపై రంగనాథుడు



నెల్లూరు(సాంస్కృతికం) : తల్పగిరి రంగనాథస్వామి ఆలయంలో శనివారం పెరియాల్వార్ల వర్ష తిరునక్షత్రం (స్వాతి) వేడుకలు కనుల పండువగా జరిగాయి. ఉదయం శ్రీదేవి భూదేవి సమేత రంగనాథస్వామికి, పెరియాల్వార్లకు తిరుమంజనం జరిగింది. భక్తుల చేసిన గోవింద నామస్మరణలు మారుమోగిపోయాయి. సాయంత్రం శ్రీవారికి గరుడ వాహనం అలంకారం, పెరియాళ్వార్లకు గజవాహన అలంకారంలో పేట ఉత్సవం జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర నీరాజనాలు అందించారు. ఈ కార్యక్రమాలను ఆలయ ఈవో ఆళ్ల శ్రీనివాసులరెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.

రొట్టెల పండుగకు రారండహో!

నేటి నుంచి ఐదురోజుల పాటు నిర్వహణ ● విస్తృత ఏర్పాట్లు చేసిన జిల్లా అధికార యంత్రాంగం

నెల్లూరు (సాంస్కృతికం, క్రైం), జూలై 5 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర పండుగగా, మత సామరస్యానికి ప్రతీకగా, కోరిన కోర్కెలు తీర్చే పండుగగా నెల్లూరులో జరిగే రొట్టెల పండుగ ఆదివారం ప్రారంభం కానుంది. 10వ తేదీ వరకు జరిగే ఈ పండక్కి తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా భక్తజనం తరలిరానుండటంతో జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను పూర్తి చేసింది. బారాషహీద్ దర్గా మైదానం, స్వర్ణాల చెరువు ఘాట్‌లు కళకళలాడుతున్నాయి. ఆదివారం నుండి 10వతేదీ వరకు అంగరంగ వైభవంగా జరిగే ఈ వేడుకలకు తరలి వచ్చే లక్షలాది మంది భక్తులకు అన్నీ సౌకర్యాలు కల్పించారు. భక్తుల ఆరోగ్యం, క్షేమంను దృష్టిలో ఉంచుకుని పరిశుభ్రత కోసం పారిశుద్యానికి నగర పాలక సంస్థ అగ్రతాంబూలం ఇచ్చింది. నిరంతర సేవల కోసం దాదాపు 5వేల మందికిపైగా సిబ్బందిని వినియోగిస్తున్నారు. అలాగే, 26 ప్రాంతాలలో ఎన్టీఆర్ సురక్షిత వాటర్ స్టాల్స్ ద్వారా మంచి నీరు అందిస్తున్నారు. చెరువు వద్ద షవర్లు ఏర్పాటు చేశారు. అలాగే దర్గా, పార్కింగ్ ప్రాంతాల్లో బయో టాయ్‌లెట్స్‌ను అందుబాటులో ఉంచారు.





బారాషహీద్ దర్గా ప్రాంగణంలో భక్తులు

● భక్తుల భద్రతే లక్ష్యంగా..

భక్తుల భద్రతకు జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్ఠ చర్యలు చేపట్టింది. ఎస్పీ కృష్ణకాంత్ పర్యవేక్షణలో 1600 పోలీసులను వినియోగిస్తున్నారు. 24 పార్కింగ్ ప్రాంతాల్లో 70 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. దర్గా ప్రాంతాన్ని విద్యుత్ శాఖ, నగర పాలక సంస్థలు విద్యుత్ వెలుగులు నింపారు. 12 అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి, 3 షిఫ్టులలో సిబ్బంది నియమించారు. గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ట్రాఫిక్ డైవర్షన్, మెయిన్ దర్గా, ఘాట్ ఏరియా, ఎంట్రీ-ఎగ్జిట్, క్యూలైన్‌లు, కంట్రోల్ రూమ్, అవుట్ పోస్ట్‌లను ఆయన పరిశీలించారు.

● గజ ఈతగాళ్లు సిద్ధం

స్వర్ణాల చెరువు ఘాట్‌లో పుణ్యస్నానాలు ఆచరించే భక్తులు ప్రమాదాల బారిన పడకుండా మత్స్యశాఖ 45 మంది గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచింది. మరో 30 మంది సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. ఇందుకోసం 3 మరబోట్లతో చెరువులోని నీటి రీసైక్లింగ్ చేస్తున్నారు. అలాగే జిల్లా అగ్నిమాపక దళ అధికారి శ్రీనివాసరావు పర్యవేక్షణలో 132 మంది సిబ్బందిని నియమించారు. అగ్నిమాపక యంత్రాలు, వాహనాలు, రెస్క్యూ బోట్లు, ఒక మిస్ట్ బుల్లెట్, 30 మందితో ప్రత్యేక బృందం అందుబాటులో ఉంటుంది.

● ఉచిత వైద్య సహాయం

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుజాత ఆధ్వర్యంలో ప్రభుత్వం తరఫున 2 వైద్యశిబిరాలు, ప్రైవేటు వైద్యశాలలు వైద్య శిబిరాలు సిద్ధం చేశారు. 3 అంబులెన్స్‌లు, సూపర్ స్పెషలిస్టు డాక్టర్‌ను సిద్ధం చేశారు.

● ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు


నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్ నుంచి దర్గా సమీపాన ఉన్న బొల్లినేని వైద్యశాల వరకు ఆరు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. వీటిల్లో రూ.10 మాత్రమే చార్జీ వసూలు చేస్తారు. ఇక నెల్లూరు నుంచి కనుమూరుకు 20 బస్సులు, ఏఎస్‌పేటకు 70 బస్సులు నడపనున్నారు. ఇక చెన్నై, బెంగళూరు, హైదరాబాదు, కర్నూలు, కడప, విజయవాడ, ఒంగోలు, తిరుపతి ప్రాంతాలకు 40 ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. ప్రత్యేక సర్వీసుల్లో సాధారణ చార్జీలే వసూలు చేయనున్నట్లు ఆర్టీసీ జిల్లా ప్రజారవాణాధికారిణి ఎస్‌కె షమీమ్ తెలిపారు. రద్దీని బట్టి బస్సుల సంఖ్యను పెంచుతామన్నారు. ఆర్టీసీ బస్టాండ్లలో అధిక ధరలు వసూలు చేస్తే 99592 25653 నెంబరుకు ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు.

● రైల్వేస్టేషన్లలో భద్రత కట్టుదిట్టం


రైల్వేస్టేషన్లలో భద్రత కట్టుదిట్టం చేశామని నెల్లూరు రైల్వే సీఐ ఏ. సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. రైల్వే డీఎస్పీ జీ.మురళీధర్ పర్యవేక్షణలో 105 మంది సిబ్బందితో నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్, నెల్లూరు సౌత్, వేదాయపాలెం, వెంకటాచలం రైల్వే స్టేషన్లలో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. రంగనాయకుల పేట రైల్వేగేటు, ఆత్మకూరు బస్టాండు రైల్వే బ్రిడ్జి, సౌత్ రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో గస్తీని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

● భక్తుల సేవకు ప్రాధాన్యత ఇవ్వండి

భక్తులకు ఇబ్బందులు లేకుండా అందరూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం దర్గా ప్రాంగణంలో ఏర్పాట్లనుఎస్పీ కృష్ణకాంత్, కమిషనర్ నందన్‌లతో కలిసి ఆయన పరిశీలించారు. దర్గా ప్రాంగణంలోని పోలీసు కంట్రోల్ రూమ్, స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సింధుప్రియ, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్



ఏర్పాట్లపై ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఆరా

నకిలీ మద్యం గుట్టురట్టు



నకిలీ మద్యం, తయారీ సామగ్రితో ఎక్సైజ్ అధికారులు

గుడ్లూరు, (ఆంధ్రజ్యోతి): నకిలీ మద్యం తయారు చేసి, బెల్టుషాపులకు సరఫరా చేస్తున్న ఓ వ్యక్తిని శనివారం ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి 400 లీటర్ల రెక్టిఫైడ్ స్పిరిట్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్‌శాఖ అసిస్టెంట్ కమిషనర్ దయాసాగర్ కథనం మేరకు.. గుడ్లూరు గ్రంథాలయంవీధిలో నివాసం ఉంటున్న ఉప్పలపాటి వీరాంజనేయులురాజుతోపాటుగా, మరికొందరు నకిలీ మద్యం తయారు చేసి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని బెల్టుషాపులకు తరలిస్తున్నారు. ఇటీవల రేపల్లె, నెల్లూరు, గోదావరి తదితర ప్రాంతాల్లో పట్టుడిన అక్రమ మద్యంపై విచారణ జరుపుతుండగా, గుడ్లూరుకి చెందిన వీరాంనేయులురాజు పేరు వెలుగులోకి వచ్చింది. ఆయన నెల్లూరులో కూరగాయల దుకాణం నడుపుతూ నకిలీ మద్యం వ్యాపారం చేస్తున్నారని అసిస్టెంట్ కమిషనర్ పేర్కొన్నారు. దీంతో అతన్ని నెల్లూరులో శనివారం అదుపులోకి తీసుకుని గుడ్లూరుకు తీసుకువచ్చి, ఆయన ఇంట్లో సోదాలు జరపగా భారీగా ఖాళీ డబ్బాలు, మద్యం సీసాలు దొరికాయన్నారు. స్థానిక గంధర్వ గిరిజనకాలనీలోని ఓ టెంట్ సామాన్ల గోదాములో కూడా స్టాక్ చేసిన ఖాళీ మద్యం సీసాలను కూడా స్వాధీనం చేసుకున్నామని వివరించారు.అంతేకాక ఆయన ఇంట్లో నకిలీ మద్యం తయారీలో కలిపే 400 లీటర్ల రెక్టిఫైడ్ స్పిరిట్‌ను, సీలింగ్ స్టిక్కర్లు, సీలింగ్ మిషన్, ఖాళీ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామని దయాసాగర్ తెలిపారు. కాగా కాలనీలో స్టాక్ ఉంచిన ఇంటి యజమాని వివరాలను, అతనికి రాజకీయ నాయకుల వివరాలను కూడా త్వరలో పూర్తిస్థాయిలో సేకరించి వివరాలు వెల్లడిస్తామన్నారు. కాగా ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు మధుబాబు,ఈశ్వరరావు, కందుకూరు సీఐ రేవతి, బుచ్చి, నెల్లూరు ఎక్సైజ్ సిబ్బంది, గుడ్లూరు వీఆర్వోలు చలమారెడ్డి, తిరుపాలు, వీఆర్ఏ నరసింహం తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 5,359 కేసుల పరిష్కారం




లోక్‌అదాలత్‌లో జిల్లా ప్రధాన న్యాయాధికారి శ్రీనివాస్

నెల్లూరు (లీగల్), జూలై 5 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నెల్లూరు జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో మొత్తం 5,359 కేసులు పరిష్కరించగా, పరిహారం కింద రూ.3,85,45,373 చెల్లించేలా నిర్ణయించారు. నెల్లూరులో 4,133, కావలిలో 191, ఉదయగిరి 93, ఆత్మకూరు 153, కోవూరు 198, గూడూరు 204, కోట 47, సూళ్లూరుపేట 98, వెంకటగిరి 122, నాయుడుపేటలో 120 కేసులను పరిష్కరించారు. నెల్లూరులోని జిల్లా కోర్టు భవనం అవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా ప్రధాన న్యాయాధికారి జీ. శ్రీనివాస్ ప్రారంభించి, ప్రసంగించారు.

అవగాహనే ముఖ్యం

జూనోటిక్ వ్యాధులపై జాగ్రత్తలు అవసరం ● జంతువులు, పక్షులను శాస్త్రీయ పద్ధతులతో పెంచాలి ● నేడు వరల్డ్ జూనోసిస్ డే

నెల్లూరు(వ్యవసాయం), జూలై 5(ఆంధ్రజ్యోతి): అనాదిగా మనిషి, జంతువుల సహచర్యం కొనసాగుతోంది. ముఖ్యంగా పౌష్టికాహారం కోసం ప్రజలు ఎక్కువగా జంతువులు, పక్షులపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అయితే జంతువుల నుంచి మనిషికి, మనిషి నుంచి జంతువులకు కొన్ని రకాల వైరస్‌లు, బ్యాక్టీరియాలు, పారాసైటిక్ వంటి అంటువ్యాధులు వస్తుంటాయి. ఇలా సంక్రమించే వ్యాధులు 280 రకాలను గుర్తించారు. వీటినే జూనోటిక్ వ్యాధులు అని పిలుస్తుంటారు. మొట్టమొదటగా 1885 జూలై 6న పిచ్చికుక్క కాటుకు వ్యాధి నిరోధక టీకా మందు విజయవంతమైన సందర్భంగా ఆ రోజును ప్రపంచ జూనోసిస్ దినోత్సవంగా జరుపుకున్నారు. ముఖ్యంగా జూనోటిక్ వ్యాధులు, ఎలా సంక్రమిస్తాయి.... నివారణ చర్యలను తెలుసుకుందాం. జంతు ప్రేమికులు, పోషకులు వీటిపై అవగాహన పెంచుకుని జాగ్రత్త వ్యవహరించాలి.



వైరల్ వ్యాధులు..

రేబీస్, మెదడువాపు, అమ్మవారు(పాక్స్), బర్డ్ ఫ్లూ, స్వైన్ ఫ్లూ, ఎబోలా, నిఫా వంటివి వైరల్ వ్యాధులు. పిచ్చికుక్క కాటు ద్వారా వ్యాప్తి చెందే అతి భయంకర వ్యాధి రేబిస్. వ్యాధిసోకితే యాంటీ రేబిస్ టీకాను కోర్సు ప్రకారం చేయించుకోవాలి. పెంపుడు కుక్కలకు రేబిస్ నిరోధర టీకాలను ప్రతి ఏటా వేయించాలి. అలాగే మెదడు వాపు వైరస్ 2 నుంచి 15 ఏళ్ల పిల్లల్లో సంక్రమిస్తుంది. ఈవ్యాధి ఎక్కువగా పందులు, దోమల వల్ల వ్యాప్తి చెందుతుంది. మనుషుల నివాసాలకు పందులను దూరంగా ఉంచాలి. శీతాకాలంలో కోళ్లలో ఎక్కువగా వ్యాప్తి చెందే బర్డ్ ఫ్లూ వల్ల అధిక మరణాలు సంభవిస్తాయి. ఇది పక్షుల ద్వారా వ్యాప్తి చెందుతుంది. అయితే ఇప్పటి వరకు మనుషుల్లో మరణాలు నమోదు కాలేదు. గుడ్లు, మాంసం బాగా ఉడికించి తినడం మంచిది. అయితే దీనికి ఇప్పటికి సరైన టీకా లేదు. స్వైన్ ఫ్లూ.. ఇది కూడా ఓ రకమైన వైరస్. వ్యాధి సోకితే మనుషుల్లో జ్వరం, తలనొప్పి, గొంతుమంట, నొప్పులు, తల తిరగడం వంటివి దీని లక్షణాలు కనిపిస్తాయి. ఇది గాలి ద్వారా వ్యాప్తి చెందుతుంది.

బ్యాక్టీరియల్ వ్యాధులు

ఆంత్రాక్స్ బ్రూసెల్లోసిస్, లెప్టోస్పైరోసిస్, సాల్మోనెల్లోసిస్, లిస్టీరియోసిస్, క్షయ(టిబి) వంటివి బ్యాక్టీరియల్ వ్యాధులు. ముఖ్యంగా బ్రూసెల్లోసిస్ వ్యాధి వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువ. ఆడ పశువు, గొర్రెలు, మేకల్లో జ్వరం వచ్చి చూడితో ఉన్నవి ఈసుకుపోవడం జరుగుతుంది. మనుషుల్లో కీళ్ల నొప్పులు, అధిక జ్వరం, వృషణాల వాపు వంటి లక్షణాలు కనిపిస్తాయి. వ్యాధి సోకిన పశువులను మంద నుంచి తొలగించడం, పాలను మరగకాచి తాగడం మంచిది. అలాగే పశువులు, గొర్రెలు, మేకలు, పందుల్లో ఎక్కువగా దగ్గుతూ క్రమంగా బక్కచిక్కిపోయి చనిపోతాయి. బాసిల్లస్ ఆంత్రాసిస్ అనే బ్యాక్టీరియా వల్ల వ్యాప్తి చెందేదే ఆంత్రాక్స్. ఇది జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే అతి భయంకర వ్యాధి. ఈవ్యాధి సోకిన పశువుల మాంసం తినకూడదు. చనిపోయిన పశువు కళేబరాలను సున్నంతో లోతుగా తవ్వి పాతిపెట్టాలి.

పారాసైటిక్ వ్యాధులు

అమీబియాసిస్, బాలాంటిడియోసిస్, సార్కోసిస్టోసిస్,టాక్సోప్లాస్మోసిస్, టీనియాసిస్, ట్రైకినెల్లోసిస్, ఆస్కారియాసిస్, స్కేబీస్(గజ్జి), తామ, హైడాటిడోసిస్, ఆంకైలోస్టోమియోసిస్ వంటికి పారా సైటిక్ వ్యాధులు. ఫంగస్ వల్ల వచ్చే చర్మ సంబంధిత అంటువ్యాధి తామర. పెంపుడు జంతువులు, పాడిపశువులతో సన్నిహితంగా మెలగడం, కనీస వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం వల్ల వ్యాప్తి చెందుతుంది. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, జంతువులకు సకాలంలో నట్టల నివారణ మందును తాగించడం వల్ల ఈ వ్యాధులను అరికట్టవచ్చు.

పాటించాల్సిన చర్యలు

జూనోటిక్ వ్యాధులపై అవగాహన అవసరం. పెంపుడు జంతువులు, పశువులు, పక్షుల పట్ల కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల వాటి నుంచి వ్యాప్తి చెందే జూనోటిక్ వ్యాధులను నివారించే అవకాశం ఉంది. ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలి. మరగకాసిన పాలను, బాగా ఉడకబెట్టిన గుడ్లు, మాంసాన్ని మాత్రమే తినాలి. కలుషితమైన నీటిని తాగరాదు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. కొట్టాల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. పిడుదులు, గోమార్లు, పేల నిర్మూలనకు తగిన చర్యలు తీసుకోవాలి. పెంపుడు జంతువులు, పక్షులను శాస్త్రీయ పద్ధతుల్లో అవగాహన పెంచుకుని పోషించాలి.

నేడు మంత్రి నారా లోకేష్ రాక

● రేపు వీఆర్ హైస్కూల్ ప్రారంభం



నెల్లూరు, (ఆంధ్రజ్యోతి): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఒక్క రోజు పర్యటన నిమిత్తం ఆదివారం నెల్లూరుకి రానున్నారు. ఆదివారం రాత్రి రోడ్డు మార్గాన నగరానికి చేరుకుంటారు. రాత్రికి అనిల్ గార్డెన్‌లో బసచేస్తారు. సోమవారం ఉదయం 8 గంటలకు నిరుపేద విద్యార్థుల కోసం అధునాతన బోధనా వసతులతో నిర్మించిన వీఆర్ హైస్కూలును లోకేష్ ప్రారంభిస్తారు. 10 గంటల వరకు వీఆర్ హైస్కూల్‌లో పిల్లలు, తల్లిదండ్రులతో ముఖాముఖి నిర్వహిస్తారు. అనంతరం 10.15 గంటల నుంచి అనిల్ గార్డెన్స్‌లో టీడీపీ నాయకులు, ముఖ్యకా ర్యకర్తలతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 2గంట లకు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి నివాసానికి చేరుకుంటారు. భోజనానంతరం సాయంత్రం 4 గంట లకు బారాషాహీద్ దర్గాను సందర్శిస్తారు. రెండు గం టలపాటు దర్గాలో భక్తుల మధ్య గడుపుతారు. సా యంత్రం ఆరు గంటలకు నెల్లూరు నుంచి బయలుదే రి రోడ్డు మార్గాన రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారు.

వైభవంగా తపస్సుమాను ఉత్సవం



నందివాహనంపై మూలస్థానేశ్వరుడు

నెల్లూరు(సాంస్కృతికం), జూలై 5(ఆంధ్రజ్యోతి): నగరంలోని మూలాపేట శ్రీకృష్ణ ధర్మరాజుల స్వామి ఆలయంలో శనివారం రాత్రి తపస్సుమాను ఉత్సవం వైభవంగా జరిగింది. మహాభారతంలో అర్జునుడు శివుడ్ని మెప్పించి పాశుపసాస్త్రం పొందిన ఘట్టం ఆధారంగా ఈ తపస్సుమాను ఉత్సవం నిర్వహించారు. పంచపాండవులు వేషధారణలో భక్తులు వచ్చి ఆ ప్రాంగణంలో కనువిందు చేశారు. అందులో అర్జునుడి వేషధారి తపస్సుమానును సాహసోపేతంగా ఎక్కారు. అక్కడి నుంచి ఫలాలు, పూలు, చాక్లెట్లు, నిమ్మకాయలు తపస్సుమాను వేడుకలను తిలకించేందుకు వచ్చిన భక్తులవైపు విసిరారు. మూలస్థానేశ్వరస్వామి సర్వాభరణాలు విశేష అలంకారంలో మేళతాళాలతో ఆలయం నుంచి ఊరేగింపుగా విచ్చేశారు. శ్రీకృష్ణధర్మరాజుల స్వామి ఆలయం నుంచి అర్జునిడి ఉత్సవ మూర్తిని విశేష అలంకా రంతో మంగళవాయిద్యా లతో ఊరేగింపుగా తీసుకువచ్చి మూలస్థానేశ్వరస్వామికి ఎదు రుగా ప్రతిష్ఠించారు. అనంతరం శివుడు, అర్జునులు మధ్య జరిగిన యుద్ధ సీనును అర్చకస్వాములు నిర్వహించా రు. అర్జునుడి పరాక్రమానికి మెచ్చి పాసుపసాస్త్రం ప్రసాదిం చడంతో భక్తులు బిగ్గరగా శివ పంచాక్షరి నామస్మరణతో ఆ ప్రాంతం మారుమోగింది. ఈ ఉత్సవానికి ఉభయదాతలుగా మీనాక్షి జ్యువెలరీ అధినేతలు చింతాల శ్రీనివాసులు, ధరణి శ్రీనివాసులు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఉదయం హోమం, విశేష పూజలు, చప్పర ఉత్సవాలు, భగవద్గీత పారాయణాలు జరిగాయి. సాయంత్రం మహాభారతం ప్రవచనం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. నగర ప్రముఖులు, ఉభయ కర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ ఈవో యు.జానకి, వివిధ ఆలయాల ఈఓలు, సిబ్బంది పర్యవేక్షించారు.

వేదగిరీశుడికి తిరుప్పావడ సేవ



వేదగిరి క్షేత్రంలో వెలసియున్న లక్ష్మీ నరసింహ స్వామికి శనివారం ఆలయ అర్చక బృందం తిరుప్పావడ సేవ నిర్వహించారు. స్వామి జన్మ నక్షత్ర మైన స్వాతి నక్షత్రం కావడంతో ముందుగా మూల విరాట్‌లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు విశేష అభిషేకాలు చేశారు. ఆపై స్వామి వారికి అత్యంత వైభవోపే తంగా తిరుప్పావడ సేవను వేదపండితులు మంత్రోశ్చరణల నడుమ వేడుకగా నిర్వహించారు. కాగా ఆలయంలో నిత్య అన్నదానమునకు భక్తుల ద్వారా రూ.10,716 అందినట్లు ఆలయ ఈవో గోపి తెలిపారు.

- నెల్లూరురూరల్, (ఆంధ్రజ్యోతి)

ఎన్నికల జాబితా నిర్వహణపై శిక్షణ

నెల్లూరు(హరనాథపురం), జూలై 5(ఆంధ్రజ్యోతి): ఎన్నిలక జాబితా నిర్వహణపై బీఎల్‌వోలకు శనివారం నుంచి ప్రారంభమైన శిక్షణ కార్యక్రమం ఈనెల 17వ తేదీ వరకు జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. రోజుకు 50 మంది బీఎల్‌వోలకు శిక్షణ ఇస్తామని ఆయన తెలిపారు.

ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

నెల్లూరు(క్రైం), జూలై 5(ఆంధ్రజ్యోతి) : ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం జరిగింది. పోలీసుల సమాచారం మేరకు.. నగరంలోని భగత్‌సింగ్‌కాలనీ సమీపంలోని జగనన్న కాలనీకి చెందిన దివ్య(26) భర్తతో విడిపోయి తన ఇద్దరు పిల్లలతో కలసి తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. ఆమెతో సన్నిహితంగా ఉండే సాయికిరణ్ గతనెలలో ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటి నుంచి ఆమె మనస్తాపానికి గురైంది. శనివారం ఆమె తన ఇంట్లోని ఫ్యానుకు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబసభ్యులు గుర్తించి చికిత్స నిమిత్తం నగరంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు బాధిత కుటుంబసభ్యులు నవాబుపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కావలిలో యువకుడు...

కావలి రూరల్, జూలై5 (ఆంధ్రజ్యోతి): ఉరి వేసుకుని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కావలి పట్టణం ముసునూరులో శనివారం వెలుగుచూసింది. రూరల్ పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కొండాపురం మండలం బోయిలవారిపాలెం గ్రామానికి చెందిన రవితేజ (22) ముసునూరులోని మహేంద్ర ట్రాక్టర్ షోరూంలో మెకానిక్ హెల్పర్‌గా పనిచేస్తూ ముసునూరులో గది అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. ఈనేపథ్యంలో ప్రతిరోజు ఉదయం షోరూం తాళాలు తీసే రవి తేజ తాళాలు తీయకపోవటంతో షోరూంలో పనిచేసే దినేష్ కుమార్, సుల్తాన్‌లు రవితేజ గది వద్దకు వెళ్లి చూడగా కమ్మికి తాడుతో ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. దీంతో వారు విషయాన్ని మృతుడి సోదరుడైన నవీన్‌కు తెలిపారు. కుటుంబ సభ్యులు వచ్చి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్‌ఐ బాజీబాబు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. మద్యం సేవించి ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబ కలహాల తోనా లేక ప్రేమ వ్యవహారంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడా అన్న కోణంలో ఎస్‌ఐ బాజీ బాబు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలిగా వల్లెపు రజనీ



వల్లెపు రజనీకి నియామకపు పత్రాన్ని అందజేస్తున్న పద్మజాయాదవ్

నెల్లూరు(హరనాథపురం), జూలై 5(ఆంధ్రజ్యోతి): జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలుగా వల్లెపు రజనీని నియమించారు. జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పెరుమాళ్ల పద్మజ యాదవ్ చేతుల మీదుగా నెల్లూరు బీవీనగర్‌లోని బీసీ సంక్షేమ సంఘం కార్యక్రమంలో శనివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెరుమాళ్ల పద్మజ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో బీసీ మహిళా సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని అందులో భాగంగా వల్లెపు రజనీని జిల్లా అధ్యక్షురాలుగా నియమించామన్నారు. నూతనంగా నియమితులైన వల్లెపు రజనీ మాట్లాడుతూ తన శక్తివంచన లేకుండా జిల్లాలో బీసీ మహిళా విభాగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. బీసీ నేత అన్నంగి రమణయ్య మాట్లాడుతూ బీసీ సంఘ బలోపేతానికి తనవంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు నక్క దినేష్‌యాదవ్, ఆర్.శ్రీకాంత్, ఎస్సీ సెల్ నేత శ్రీనివాసులు, శైలజయాదవ్, మొగరాల సురేష్, కనుపర్తి గంగాధర్, గుండాల సురేంద్ర యాదవ్, మౌనిక, బుజ్జమ్మ, బండి మయూరి, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

విలువైన మందులు
చెత్తకుప్పల పాలు!

● కాలం చెల్లినవని పడేసిన వైద్య సిబ్బంది

బుచ్చిరెడ్డిపాళెం, జూలై5(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు అందాల్సిన మాత్రలు రోడ్డుపాలౌతున్నాయి. విలువైన మందులకు (మెడికల్స్) కాలం చెల్లిందంటూఅధికారులు, సిబ్బంది చెత్తకుప్పలో వేయడం వైద్యశాఖ నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం. చెత్త కుప్పల్లో దర్శనమిస్తున్నాయి. బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని మలిదేవి కాలువకట్ట, మలిదేవి బ్రిడ్జి సమీపంలో పడమరవైపు కాలువ కట్టపైన మందులు దర్శనమిస్తున్నాయి. దీంతో స్థానికులు అవాక్కవుతున్నారు. 2024, 2025 సంవత్సరాలకు సంబంధించి గత 8 నెలలనుంచి 3 నెలల క్రితం వరకు కాలం చెల్లిన మల్టీ విటమిన్ మందులు, పెయిన్ కిల్లర్స్, అసిత్రోమైసిన్ తదితర ఖరీదైన యాంటీ బయోటిక్, గ్యాస్ట్రిక్, ఇతర మందులు జన సంచారం కలిగిన ప్రదేశాలలో పడేయడంతో అధికారుల నిర క్ష్యంపై విమర్శలు వినిపిస్తున్నాయి. అటు రోగుల కూ ఇవ్వక, ఇటు వాపస్ ఇవ్వకుండా కాలం చెల్లే వరకు (9 నెలలపాటు) పెట్టుకుని రోడ్డుపై పడే యడం ఏంటని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. మందుల ప్యాకెట్లపై వున్న బ్యాచ్ నెంబ ర్లు పరిశీలిస్తే అవి ఏ ఆసుపత్రిలోవనేది తెలుస్తుంది.



చెత్తలో పడేసిన మందులు

సుందరంగా కోర్టు ప్రాంగణం

● జిల్లా ప్రధాన న్యాయాధికారి శ్రీనివాస్

నెల్లూరు (లీగల్), జూలై 5 (ఆంధ్రజ్యోతి): జిల్లా కోర్టు ప్రాంగణాన్ని సుందర నందనవనంగా తీర్చిదిద్దుతామని జిల్లా ప్రధాన న్యాయాధికారి జీ. శ్రీనివాస్ చెప్పారు. నెల్లూరులోని జిల్లా కోర్టు భవనం అవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌ను ప్రారంభించి, మాట్లాడారు. కోర్టు ప్రాంగణంలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి తన శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. పార్కింగ్, ట్రాఫిక్ సమస్య లేకుండా చేస్తానన్నారు. అలాగే కోర్టు ముందు భాగంలో న్యాయస్థానాల భవన సముదాయాన్ని సూచించేలా బోర్డు పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లా కోర్టు వెనుక భాగంలో ఎలాంటి ఆక్రమణలు జరగకుండా, అక్కడ ప్రైవేట్ వాహనాలు పెట్టకుండా ఆంక్షలు విధించనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటవ అదనపు జిల్లా న్యాయాధికారి జీ.గీత, ఎస్పీ. కృష్ణకాంత్, రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పులిమి అయ్యప్పరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నందన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జీ.వాణి తదితర న్యాయాధికారులు, న్యాయవాదులు, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ వీ. రంగారావు తదితరులు పాల్గొన్నారు. ప్రిసైడింగ్ అధికారులుగా నెల్లూరులో 3వ అదనపు జిల్లా న్యాయాధికారి ఎల్.తేజోవతి, 1వ అదనపు సీనియర్ సివిల్ న్యాయాధికారి ఎస్.శ్రీనివాస్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి జీ.స్వాతి, మొదటి తరగతి రెండవ అదనపు జ్యూడీషియల్ న్యాయాధికారి ఎల్.శారదారెడ్డి, మూడవ అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి షేక్ అబ్దుల్ రహమాన్, మొదటి తరగతి నాల్గవ అదనపు జ్యూడీషియల్ న్యాయాధికారి షేక్ నిషాద్ నాజ్ వ్యవహరించి, కేసులను పరిష్కరించారు.



మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

● శిక్షణ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

నెల్లూరు(జడ్పీ), జూలై 5(ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో మౌలిక వసతులు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ సూచించారు. నెల్లూరులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన పంచాయతీ పురోగతి సూచిక అనే అంశంపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ భారత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో 9 అంశాలతో కూడిన పటిష్ఠమైన ఒక వ్యూహాన్ని రూపొందించిందన్నారు. సంబంధిత అధికారులందరూ శిక్షణలో పూర్తిగా భాగస్వాములై అన్ని అంశాలలో అవగాహన పెంపొందించుకుని గ్రామాల సంపూర్ణాభివృద్ధికి, పేద, బడుగు, బలహీన వర్గాలు, మహిళా సాధికారతకు కృషి చేయాలన్నారు. మండల సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులను సక్రమంగా వినియోగించాలని, గ్రామాల్లో అవసరమైన పనులను చేపట్టి ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని సంక్షేమం, మౌలిక వసతులు, పారిశుధ్యంపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

10న చలో విజయవాడ

నెల్లూరు(విద్య), జూలై 5(ఆంధ్రజ్యోతి) : విద్యారంగం సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి షేక్.షారూక్ తెలిపారు. నగరంలోని వీఆర్‌సీ సెంటర్‌లో శనివారం చలో విజయవాడ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినా విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ఆరు రకాల పాఠశాలలను ధ్వంసం చేస్తూ నేడు 9 రకాల విద్యావ్యవస్థను తీసుకువచ్చి విద్యారంగాన్ని గందరగోళం చేస్తున్నారని విమర్శించారు. పాఠశాల, కళాశాలల అధికారులు ఇష్టానుసారంగా, నిబంధనలను తుంగలో తొక్కి ప్రైవేట్ కళాశాలకు, పాఠశాలలకు అనుమతులు ఇస్తుండడంతో సందుకో విద్యాసంస్థ ఏర్పడుతోందన్నారు. వీటిపై కనీస చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారన్నారు. కేజీ నుంచి పీజీ వరకు ఉన్న అన్ని రకాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టనున్న చలో విజయవాడకు విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నేతలు ఆసిర్, ఖాదర్‌మస్తాన్, హర్ష, నవీన్, వంశీ, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగం హామీలు అమలు చేయాలి

● విద్యార్థి సంఘాల డిమాండ్

నెల్లూరు(విద్య), జూలై 5(ఆంధ్రజ్యోతి) : యువగళం పాదయాత్రలో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంపై ఇచ్చిన హామీలను నెరవేర్చాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. నగరంలో సంతపేట కార్యాలయంలో శనివారం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ విద్యార్థి సంఘాల నేతలు నిర్వహించిన సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.మస్తాన్‌షరీఫ్ మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.6,400 కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఇప్పటికే కార్పొరేట్, ప్రైవేట్ కళాశాలల్లో డిగ్రీ, పీజీ, పూర్తి చేసుకున్న విద్యార్థులు సర్టిఫికెట్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే మెడికల్ కళాశాలలో నూతనంగా పిపిపి విధానాన్ని తీసుకుని వచ్చి పేద మెరిట్ విద్యార్థులకు వైద్యవిద్యను దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ పూర్తి చేసుకుని పీజీకి వెళ్లే విద్యార్థుల కోసం జీవో నెం 77ను రద్దు చేస్తామని లోకేష్ ఇచ్చిన హామీ నెరవేరకపోవడంతో పీజీ కళాశాలల్లో ఫీజులు 300శాతం పెంచి పేద విద్యార్థులను ఉన్నత విద్యను దూరం చేస్తున్నారన్నారు. నిరుద్యోగ భృతి నెలకు రూ.3వేలు అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా 2025 ఫిబ్రవరిలో నిర్వహించిన స్కిల్‌సెన్సెక్స్ సర్వే ప్రకారం రాష్ట్రంలో ఉపాధి లేని వారి సంఖ్య కోటిన్నరకు పైగానే ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందన్నారు. త్వరలోనే తాము నిరుద్యోగ అర్జీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో నేతలు హుస్సేన్, సిద్ధు, అభినవ్, జాహ్నవ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



సంగం బ్యారేజీ వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్న ఏఈ వినయ్ కుమార్


బ్యారేజీ వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

సంగం, జూలై 5 (ఆంధ్రజ్యోతి): సంగం బ్యారేజీ, ఆనకట్ట వద్ద ఇరిగేషన్ సెక్షన్ ఏఈ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేశారు. నెల్లూరు బారా షహీద్ దర్గాకు రొట్టెల పండుగకు వచ్చే భక్తులు సంగం ఆనకట్ట, బ్యారేజీ వద్దకు స్నానాల కోసం వస్తుంటారు. ఈక్రమంలో బ్యారేజీ వద్ద లోతైన నీటిలో స్నానాలకు దిగి ప్రమాదాల బారిన పడుతుంటారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పలుచోట్ల ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో ఆయన వెంట బ్యారేజీ ఏఈ మల్లికార్జున ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడి మృతి

వరికుంటపాడు (ఉదయగిరి రూరల్), జూలై 5 (ఆంధ్రజ్యోతి): స్థానిక జాతీయ రహదారిపై చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ యువకుడు మృతిచెందినట్లు శనివారం ఎస్‌ఐ రఘునాథ్ తెలిపారు. దుత్తలూరు మండలం కొత్తపేటకు చెందిన తాళ్లూరి కృపానందం (22) శుక్రవారం రాత్రి ప్రకాశం జిల్లా పామూరు నుంచి మోటారుబైకుపై స్వగ్రామానికి వెళ్తూ ప్రమాదవశాత్తు వరికుంటపాడు గ్రామ సమీపంలో బోల్తా పడ్డాడు. దీంతో గమనించిన స్థానికులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నెల్లూరులోని వైద్యశాలకు తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారన్నారు. అనంతరం ఉదయగిరిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబీకులకు అప్పగించినట్లు తెలిపారు.

వింత వ్యాధితో బాలుడు...



లక్ష్మీనరసింహ (ఫైల్)

విడవలూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): అంతుపట్టని వింత వ్యాధితో ఓ బాలుడు మృతి చెందిన సంఘటన అలగానిపాడు గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. చల్ల హరికృష్ణ, పద్మ దంపతులకు రెండో సంతానమైన లక్ష్మీ నరసింహ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నాడు. అయితే బాలుడికి బాల్యం నేంచే కండరాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడని తల్లిదండ్రులు తెలిపారు. సక్రమంగా నడవలేక చాలా ఇబ్బంది పడేవాడని, లక్షలాది రూపాయలు ఖర్చు చేసి వైద్యం చేయించినా వ్యాధి నయం కాలేదన్నారు. రోజు రోజుకీ శరీరంలోని కండరాలు చచ్చుబడడంతో లక్ష్మీ నరసింహ మృతి చెందాడు. దీంతో బాలుడి కుటుంబం విషాదంలో మునిగిపోయింది.

నెల్లూరు సిటీ
రూరల్, కోవూరు, సర్వేపల్లి

ఆంధ్రజ్యోతి

ఆదివారం, 6 జూలై 2025

7

www.andhrajyothy.com

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	123
స్కిన్ చికెన్	224
స్కిన్‌లెస్	246

కోడిగుడ్ల ధర (100): 570

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)	
ఒక గ్రాము ధర	రూ.9332
వెండి కిలో ధర	రూ. 111100
వెండి ఒక గ్రాము	రూ.114.10

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

నెల్లూరు(క్రైం), జూలై 5(ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ బస్టాండులో వివాహిత అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు.. నగరానికి అంజయ్య భార్య తరచూ ఫోన్‌లో మాట్లాడుతూ ఉండటంతో దంపతుల మధ్య మనస్పర్థలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఈనెల 2వ తేదీన దంపతులు తమ బంధువులతో కలిసి ఊరెళ్లేందుకు ఆర్టీసీ బస్టాండుకు వచ్చారు. అక్కడ నుంచి వివాహిత అదృశ్యమైంది. ఈ మేరకు ఆమె భర్త శనివారం చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పదవులు బాధ్యతగా స్వీకరించాలి

● పురపాలక శాఖామంత్రి పొంగూరు నారాయణ

నెల్లూరు(వైద్యం), జూలై 5(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వంలో ఇచ్చిన పదవులను బాధ్యతగా స్వీకరించి విధులు నిర్వహించాలని పురపాలక శాఖామంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. శనివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో టీడీపీ డివిజన్ అధ్యక్షుడు, క్లస్టర్, కో క్లస్టర్‌ల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కష్టపడి పనిచేసే వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఖాదీ గ్రామీణ పరిశ్రమల కార్పొరేషన్ చైర్మన్, నెల్లూరు సిటీ అబ్జర్వర్ కేకే చౌదరి మాట్లాడుతూ రాజకీయాల్లో జవాబుదారితనం చాలా ముఖ్యమన్నారు.



మాట్లాడుతున్న మంత్రి పొంగూరు నారాయణ

నెల్లూరు సిటీలో మంత్రి నారాయణ దాన్ని తూ.చ తప్పకుండా పాటిస్తున్నారని చెప్పారు. కష్టపడి పని చేసే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేర్చాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సుపరిపాలన తొలిఅడుగు లక్ష్యాన్ని నూరు శాతం పూర్తి చేయాలని కోరారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నెం శ్రీనివాసులు మాట్లాడుతూ మంత్రి నారాయణపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు అపారమైన నమ్మకం ఉందన్నారు. ఆయనతో కలిసి పనిచేసే వారికి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఇడమాడకల కుమార్ మాట్లాడుతూ అమరావతి రూపశిల్పి మంత్రి నారాయణేనన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు డివిజన్ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

సమష్టిగా పనిచేసి ప్రజలకు అండగా నిలుద్దాం

● రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పిలుపు

నెల్లూరు రూరల్, జూలై 5(ఆంధ్రజ్యోతి): సమష్టిగా పని చేసి ప్రజలకు అండగా నిలుద్దామని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం నెల్లూరులోని తన కార్యాలయంలో ఇటీవల కొత్తగా ఎన్నికైన టీడీపీ అనుబంధ సంఘాల అధ్యక్షుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. నెల్లూరురూరల్ నియోజకవర్గ పార్టీ పరిశీలకులుగా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రహ్మణ్యం, రాష్ట్ర కార్యదర్శులైన ఎస్ఎండీ ముస్తాఖ్‌హుస్సేన్, మానేటి వెంకటరెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, నాయకులు భానుశ్రీ, జలదంకి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. కాగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని 33వ డివిజన్ వెంగళరావు నగర్‌లో నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి రానున్న దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కరణం మంజుల, నాయకులు హజరత్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

ఏపీకి చంద్రబాబే బ్రాండ్ అంబాసిడర్

నెల్లూరు (సిటీ), జూలై 5(ఆంధ్రజ్యోతి) : ఏపీకి సీఎం చంద్రబాబే బ్రాండ్ అంబాసిడర్ అని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. శనివారం తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా గుర్రాలమడుగు ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనుభవం కలిగిన చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నందు వల్లే ఏపీకి పరిశ్రమలు వస్తున్నాయని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత ఆయనదన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికి తల్లికివందనం పథకం ద్వారా నగదు జమ చేయడం జరిగిందన్నారు. ఏపీలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించమే ధ్యేయంగా చంద్రబాబు, లోకేష్‌లు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మరో 4 ఏళ్లలో ఏపీ రూపురేఖలు మారుతాన్నాయని తెలిపారు.



అభివాదం చేస్తున్న నుడా చైర్మన్ శ్రీనివాసులురెడ్డి

5,985 మంది కార్మికులతో పారిశుధ్య పనులు

● ఏడు జోన్లుగా విభజించి 163 మందితో పర్యవేక్షణ ● రొట్టెల పండుగులో పరిశుభ్రతకు ప్రాధాన్యం ● 'ఆంధ్రజ్యోతి'తో ఆరోగ్య అధికారి చైతన్య

నెల్లూరు(సిటీ), జూలై 5(ఆంధ్రజ్యోతి): నెల్లూరు బారాషహీద్ దర్గా వద్ద ఆదివారం నుంచి అట్టహాసంగా మొదలు కానున్న రొట్టెల పండుగలో పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తు భారీ ప్రణాళికతో సిద్ధమయ్యామని కార్పొరేషన్ ఆరోగ్య అధికారి డాక్టర్ చైతన్య తెలిపారు. పారిశుధ్య విభాగం నుంచి తీసుకుంటున్న చర్యలను ఆయన శనివారం ఆంధ్రజ్యోతికి వివరించారు. 5,985 మంది ప్రైవేట్ పారిశుధ్య కార్మికులను రంగంలోకి దింపుతున్నట్లు తెలిపారు. వీరితో భక్తులకు మెరుగైన శుభ్రతను కల్పిస్తామన్నారు. రొట్టెల పండుగ జరిగే ప్రాంతాలైన బోటు పాయింట్, ఘాట్‌లోని 5, 10 పిల్లర్లు షవర్ పాయింట్లు, ఘాట్ మొయిన్‌రోడ్డు, దర్గా వెనుక వైపు, ఎన్ఎంసీ రిసెప్షన్ సెంటర్, దర్గా వద్ద, ఈద్గా ప్రాంతంతో పాటు దర్గా 2వ గేట్, జడ్పీ కార్యాలయం, క్లబ్, ఎస్పీ ఆఫీసు, కేవీఆర్ కూడలి ప్రాంతాలను 7 జోన్లగా విభజించి పారిశుధ్య పనులను నిత్యం పర్యవేక్షించనున్నామన్నారు. ఇందు కోసం 30 మంది శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, 52 మంది సెక్రటరీలు, మరో 81 మంది మేస్త్రీలను నియమించినట్లు తెలిపారు. వీరంతా జోన్ల వద్ద మెరుగైన పారిశుధ్యానికి కార్మికులతో సమన్వయం చేసుకుని 5 రోజుల పాటు జరిగే పండుగకు వచ్చే భక్తులకు లోపాలు లేకుండా పరిశుభ్రతను అందిస్తారన్నారు. చెత్తను ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డులకు తరలించేందుకు 7 టాటాఏసీ మినీ వాహనాలు, 8 ట్రాక్టర్లు, 2 చిన్న కంప్యాక్టర్లు, ఒక పెద్ద కంప్యాక్టరును వినియోగించనున్నామన్నారు. భక్తులు వ్యర్థాలను నేలమీద వేయకుండా ఉండేందుకు 1100 లీటర్ల సామర్థ్యం కలిగిన 16 బిన్లను అందుబాటులో ఉంచుతున్నామన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ చైతన్య

● పార్కింగ్ ప్రాంతాల్లో నిఘా

నగరంలో పలు చోట్ల భక్తులకు పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఇక్కడ భక్తుల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్లను అందుబాటులో ఉంచామని, శానిటేషన్ సూపర్‌వైజర్లు నలుగురు నిత్యం పారిశుధ్య పనుల కోసం పర్యవేక్షిస్తారన్నారు. ఎక్కడ ఎలాంటి అవసరం తలెత్తిన వెంటనే ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ, రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిలు సూచనలు మేరకు మెరుగ్గా పారిశుధ్య ప్రణాళిక తయారు చేసుకుని నిర్వహణ బాధ్యతలను తీసుకున్నామన్నారు.

పెన్షన్, డీఏలు ఇప్పించండి

నెల్లూరు(సాంస్కృతికం), జూలై 5(ఆంధ్రజ్యోతి): జిల్లా గ్రంథాలయ సంస్థలో విశ్రాంత ఉద్యోగుల పెన్షన్లు, డీఏ బకాయిలు ఇప్పించాలని రాష్ట్ర విద్యా, ఐటీ గ్రంథాలయ శాఖ మంత్రి నారా లోకేష్‌బాబుకు నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఆ సంఘం అధ్యక్షుడు ఐ.సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్.పెంచలయ్య, ఉపాధ్యక్షుడు వి.సుధాకరాచారి, కోశాధికారి ఏడుకొండలు విలేకరులతో మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగులకు 2 నెలలుగా పెన్షన్ ఇవ్వలేదని తెలిపారు. అలా డీఆర్‌ఏ బకాయిలను చెల్లించలేదని ఆవేదనలు వ్యక్తం చేశారు. సకాలంలో విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ అందకపోవడంతో తమ కుటుంబాలు చాలా ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. పదవీ విరమణ చేసినవారికి బెనిఫిట్స్ ఇప్పటివరకు చెల్లించలేదన్నారు.

న్యూస్ బాక్స్

బంగారం చోరీపై కేసు నమోదు

నెల్లూరు(క్రైం), జూలై 5(ఆంధ్రజ్యోతి): నగరలోని వెంగళరావునగర్‌లో విశ్రాంత రైల్వే ఉద్యోగుల నివాసంలోని బీరువాలో 34 గ్రాముల బంగారు ఆభరణాలు మాయమైన ఘటనపై వేదాయపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. వెంగళరావ్‌నగర్‌లో విశ్రాంత రైల్వే ఉద్యోగులు వెంకటేశ్వర్లు, కొండమ్మ దంపతులు నివాసం ఉంటున్నారు. వారికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. చిన్న కుమారుడు ప్రసన్నకుమార్‌కు వివాహం నిశ్చయం అయ్యింది. ఆయన గతనెల 29న బీరువాలోని తన బంగారు బ్రాస్‌లెట్, రెండు చైన్‌లు కోసం చూడగా అవి కనిపించలేదు. బంగారు ఆభరణాలు మాయంపై ఈనెల 4వ తేది రాత్రి వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల పనిమానేసిన పనిమనిషిపై అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హాకీ స్టిక్స్‌తో దాడిపై కేసు నమోదు

నెల్లూరురూరల్, జూలై 5(ఆంధ్రజ్యోతి) : అసభ్యకర పోస్టులపై ప్రశ్నించినందుకు తనను హాకీ స్టిక్స్‌తో కొట్టారని అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ గుంజి వేణు శనివారం తెలిపారు. సీఐ కథనం మేరకు.. వావిలేటిపాడు ప్రాంతానికి చెందిన సాయిరాం అతని బాబాయ్ జనసేన పార్టీలో నాయకుడు శ్రీపతి రాముపై అసభ్యకర పోస్టులు ఎందుకు పెట్టావని వినిత్ అనే యువకుడిని ప్రశ్నించాడు. ఈ క్రమంలో వైసీపీలో కొనసాగుతున్న వంశీ, అతని స్నేహితుడు కమల్ వచ్చి సాయిరాంను బులెట్‌పై ఎక్కించుకుని గుండ్లపాళెం వద్దనున్న లేఅవుట్‌లోకి తీసుకెళ్లి హాకీ స్టిక్స్‌తో కొట్టారు. ఈమేరకు బాధితుడు సాయిరాం ఫిర్యాదు ఇవ్వడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా జనసేన పార్టీకి చెందిన నాయకులు రూరల్ పోలీసు స్టేషన్‌కు చేరుకుని వంశీ, కమల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని సీఐ గుంజి వేణుకు వినతిపత్రం అందచేశారు.

బాలికపై అత్యాచారయత్నం

నెల్లూరురూరల్, జూలై 5(ఆంధ్రజ్యోతి) : తొమ్మిదేళ్ల బాలికపై 32 ఏళ్ల యువకుడు అత్యాచార యత్నానికి పాల్పడటంతో అతనిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు రూరల్ సీఐ గుంజి వేణు శనివారం తెలిపారు. ఆయన కథనం మేరకు... 3వ మైలు అంబేడ్కర్‌నగర్‌లో నివాసముంటున్న వివరం శ్రీనయ్య అదే ప్రాంతానికి చెందిన బాలికను మభ్యపెట్టి 2వ తేదీన తన ఇంట్లోకి తీసుకెళ్లి అత్యాచార యత్నం చేయగా సదరు బాలిక కేకలు వేయడంతో వదిలేశాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

జాతీయ లోక్ అదాలత్ ద్వారా రూ.1.20 కోట్ల వసూళ్లు

నెల్లూరు(సిటీ), జూలై 5(ఆంధ్రజ్యోతి) : జిల్లా ప్రధాన న్యాయస్థానంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్ ద్వారా కార్పొరేషన్‌కు రూ. 1.20 కోట్లు వసూళ్లు అయినట్లు అధికారులు తెలిపారు. రెవెన్యూ విభాగానికి చెందిన వివిధ కేటగిరీల ద్వారా రూ.62 లక్షలు, సిటీప్లానింగ్ విభాగం నుంచి వివిధ అంశాలపై నడుస్తున్న కేసుల ద్వారా మరో రూ.58 లక్షలు వసూళ్లు అయినట్లు అధికారులు చెప్పారు. ఆస్తి పన్నులు కట్టకుండా, అనధికార నిర్మాణాలు, అతిక్రమించి నిర్మాణదారులకు 264 మందికి నోటీసులు ఇవ్వగా వారిలో 110 మంది హాజరై తమ కేసులను పన్నులు, అపరాధ రుసుములు చెల్లించి పరిష్కరించుకున్నట్లు తెలిపారు. మిగిలినవారు సమయం కోరినట్లు అధికారులు తెలిపారు. న్యాయస్థానంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని కమిషనర్ పరిశీలించారు.

అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నెల్లూరు(వైద్యం), జూలై 4 (ఆంధ్రజ్యోతి) : అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులకు భద్రత కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ తెలిపారు. శనివారం నగరంలోని జెట్టీ శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఆటో కార్మిక సంఘం నగర కార్యదర్శి పిడుగు మురళి సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా మూలం రమేష్ మాట్లాడుతూ కార్మికులు ప్రమాదవశాత్తు అకస్మాత్తుగా మృతి చెందితే వారి కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం చట్టం చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్ మాట్లాడుతూ రవాణారంగంలో గుదిబండగా మారిన జీవో నెంబర్ 21ని, కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్‌ను రద్దు చేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కోరారు. దీనికి నిరసనగా ఈనెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. అనంతరం మృతుడు మురళి కుటుంబానికి కార్మిక సంఘాల సహకారంతో రూ.2 లక్షల అందచేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టీవీవీ ప్రసాద్, నగర, రూరల్ కార్యదర్శులు నాగేశ్వరరావు, పెంచయలనరసయ్య, ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజా, సురేష్, శ్రీనివాసులు, సుధాకర్, ప్రసాద్, రవీంద్ర, బాబూరావు పాల్గొన్నారు.

రాష్ట్రీయ తెలిక మహాజన్ సంఘటన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడిగా గ్రోసు సుబ్బారావు



నెల్లూరు(సాంస్కృతికం), జూలై 5(ఆంధ్రజ్యోతి) : జాతీయ స్థాయిలో గాండ్ల, తెలికుల సామాజిక వర్గం అభ్యున్నతికి ఏర్పడిన రాష్ట్రీయ తెలిక సాహు మహాజన సంఘటన్ సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడుగా గ్రోసు సుబ్బా రావు నియమితులయ్యారు. ఈయన హోటల్ వ్యాపారం ద్వారా మంచి గుర్తింపు పొందారు. అలాగే తన సొంత నిధులతో ప్రతి ఏటా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతిభ కలిగిన గాండ్ల, తెలికుల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందిస్తున్నారు. ఈ సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఆ పదవి లభించింది.

పునిత్‌సాగర్ అభియాన్‌లో ఎన్‌సీసీ కేడెట్స్

నెల్లూరు(విద్య), జూలై 5(ఆంధ్రజ్యోతి) : స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా నగరంలోని రావూస్ కళాశాలల ఎన్‌సీసీ కేడెట్స్ శనివారం ఇందుకూరుపేట మండలం మైపాడులో పునీత్‌సాగర్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని సముద్ర పరివాహక బీచ్ క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్నల్ అరునాథ్‌కుమార్ మాట్లాడుతూ సముద్ర తీరప్రాంతాలు సుందరంగా ఉండాలన్నదే భారత ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. దీనికోసంగా దేశంలోని పర్యాటక ప్రాంతాలైన సముద్ర తీరాలను పరిశుభ్రంగా ఉండేలా తమ క్యాడెట్స్ సేవలందిస్తున్నారన్నారు. దీనితో పాటు విద్య, ఆరోగ్య, రక్షణ విభాగాల్లో కూడా కేడెట్స్ సేవలందించేందుకు సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రావూస్ ఎన్‌సీసీ అధికారి బీ.పెంచల ప్రసాద్, సిబ్బంది, కేడెట్స్ పాల్గొన్నారు.

వైసీపీని వీడి టీడీపీలో చేరిన మన్నెమాల

● గురివిందపూడిలో 150 కుటుంబాల చేరిక

మనుబోలు, జూలై 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని గురివిందపూడి వైసీపీ సీనియర్ నాయకులు మన్నెమాల సుధీర్‌రెడ్డి శనివారం వైసీపీని వీడి టీడీపీలో చేరారు. కనుపూరు కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వద్దినేని మస్తాన్‌నాయుడు ఆధ్వర్యంలో సుధీర్‌రెడ్డి, ఆయనతో పాటు గురివిందపూడి నుంచి 150 కుటుంబాలు నెల్లూరులోని మస్తాన్‌నాయుడు నివాసం నుంచి ర్యాలీగా ఎమ్మెల్యే కార్యాలయానికి చేరు కున్నారు. పార్టీలో చేరేందుకు వచ్చిన సుధీర్ రెడ్డికి ఎమ్మెల్యే టీడీపీ కండువా వేసి స్వాగతం పలికారు. మన్నెమాలతో పాటు కుమారుడు, సోదరులు టీడీపీ కండువాలు వేసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సుధీర్ రెడ్డి చాలా సౌమ్యుడన్నారు. పాత, కొత్త టీడీపీ నాయ కులను కలుపుకుని ముందుకు వెళతామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గాలి రామ కృష్ణారెడ్డి, మండలాధ్యక్షుడు పొన్నూరు రామకృష్ణయ్య, నాయకులు శ్రీహరిరెడ్డి, నాగేశ్వరరావు, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.



మన్నెమాలకు కండువా వేస్తున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

మనుబోలు, జూలై 5(ఆంధ్రజ్యోతి): ఆగస్టు 15 నుంచి మహిళలకు జిల్లా పరిధిలో ఉచితబస్సు ప్రయాణం అమలు చేయనున్నామని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని వీరంపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అమలు చేసిన పథకాల కరపత్రాలను అందించారు. సమస్యలు పరిష్క రించేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా పేదప్రజలకు ఏకష్టం వచ్చినా తాను అండగా నిలుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మండలాధ్యక్షుడు పి.రామకృష్ణయ్య, కేసీపీసీ చైర్మన్ మస్తాన్‌నాయుడు, నాయకులు రఘురామయ్య, యా నాద్రి నాయుడు పాల్గొన్నారు.

వృద్ధుల అదృశ్యంపై ఎమ్మెల్యే ఆరా...

మండలంలోని నాయుడుపల్లికి చెందిన ఇద్దరు వృద్ధుల అదృశ్యంపై శనివారం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరా తీశారు. బాధితుల నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. గతనెల 26న నాయుడుపల్లికి చెందిన అన్నదమ్ములు కోట పాటి సుబ్బయ్య, రత్నయ్య అనంతసాగరం మండలంలోని మల్లెంకొండలో స్వామి దర్శ నానికి వెళ్లి తిరిగి రాలేదు.

చెల్లాయపాళెం డొంక రోడ్డుకు మోక్షం

బుచ్చిరెడ్డిపాళెం, జూలై 5 (ఆంధ్రజ్యోతి): బుచ్చి, జొన్నవాడ ప్రధాన మార్గంలో నుంచి చెల్లాయపాళెం వెళ్లే డొంక రోడ్డుకు కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చొరవతో మోక్షం కలిగింది. జొన్నవాడ నుంచి సెంట్రల్ ఛానల్ కరకట్ట వెంబడి చెల్లాయపాళెం వరకు ముళ్ల పొదలతో మూసుకుపోయి ప్రమాదకరంగా మారింది. ఈ రోడ్డును ఎమ్మెల్యే తన సొంత నిధులతో రోడ్డుకు ఇరువైపులా ముళ్ళపొదలు తొలగించి, గుంతలు పూడ్చించారు. చెల్లాయపాళెం నుంచి బుచ్చికి దగ్గరగా వెళ్లేందుకు అనువైన ఆ మార్గం బాగుపడటంతో రైతులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

'సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి'

ముత్తుకూరు, జూలై 5 (ఆంధ్రజ్యోతి) : దేశవ్యాప సార్వత్రిక సమ్మెలో కార్మికవర్గం పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, సీఐటీయూ కృష్ణపట్నం క్లస్టర్ అధ్యక్షుడు గడ్డం అంకయ్య పిలుపునిచ్చారు. ముత్తుకూరు శ్రామికభవన్‌లో సీఐటీయూ ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆటో యూనియన్ ప్రెసిడెంట్ విజయ్‌కుమార్, రామయ్య, బెల్లంకొండ సురేష్, ప్రశాంత్, ప్రసాద్, బిల్లీబాయ్, ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

రాపూరులో పీర్ల సంబరాలు

రాపూరు, జూలై 5 (ఆంధ్రజ్యోతి): మండలంలో పీర్ల పండుగ సంబరాలు కొనసాగుతున్నాయి. మొహర్రం పర్వదినం పురస్కరించుకుని రాపూరు పట్టణంతోపాటు ఓబులాయపల్లి, మసీద్‌పేట పల్లెల్లో పీర్ల పండుగ వేడుకలు నిర్వహిస్తున్నారు.

'ఓటరు నమోదులో అవకతవకలు జరిగితే చర్యలు'

విడవలూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ఓటర్ల నమోదులో అవకతవకలు జరగకుండా బీఎల్ఓలు జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దారు చంద్రశేఖర్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దారు సురేష్‌బాబులు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులపై బీఎల్‌ఓలకు శనివారం శిక్షణా తరగతులను నిర్వహించారు. బీఎల్‌వోలు ఓటర్ల వివరాలను సేకరించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటు హక్కుని కల్పించటంతోపాటు ఎవరైనా మరణిస్తే వారి ఓటుని తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ఎంటీ శ్రీనివాసులు, ఎన్నికల సీనియర్ సహాయకులు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దారు చంద్రశేఖర్

కిక్కిరిసిన కసుమూరు

వెంకటాచలం, జూలై 5 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు బారాషహీద్ దర్గా వద్ద జరుగుతున్న రొట్టెల పండుగకు హాజరైన భక్తులు దక్షణ భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కసుమూరు మస్తాన్ వలీ దర్గాకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అయితే బారాషహీద్ దర్గా వద్ద ఆదివారం నుంచి రొట్టెల పండుగ ప్రారంభం కానుంది. దీంతో శనివారం నుంచే కసుమూరు గ్రామంలో భక్తుల తాకిడి నెలకొంది. భక్తులు మస్తాన్ వలీ దర్గాను దర్శించుకుని ప్రార్థనలు చేశారు. వెంకటాచలం నుంచి కసుమూరు వరకు వాహనాలు బారులు తీరాయి. ఉచిత వైద్య శిబిరం, తాగునీరు, షామియాలు, విద్యుత్ దీపాలంకరణలు ఏర్పాటు చేశారు. దర్గా ప్రధాన మార్గంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. వక్ఫ్‌బోర్డు దర్గా ఈఓ షేక్ షరీఫ్, దర్గా కేర్ టేకర్ పఠాన్ అస్లాం ఖాన్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు.



కసుమూరు దర్గా వద్ద భక్తుల రద్దీ

కులమతాలకు అతీతంగా మొహర్రం

బుచ్చిరెడ్డిపాళెం, జూలై5(ఆంధ్రజ్యోతి): బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీతోపాటు మండలంలోని వాడ వాడలా మొహర్రం నెల ప్రారంభం నుంచి జరుగుతున్న మొహర్రం వేడుకల్లో భాగంగా 9వ రోజు శనివారం పీర్ల చావిడులలో నెలకొల్పిన పీర్లును కులాలు, మతాలకు అతీతంగా భక్తులు పీర్లును దర్శించుకున్నారు. బుచ్చిలో ఖాజానగర్, హౌస్ తోట, కాశీపాళెం, మండలంలోని రేబాల, కాగులపాడు, మినగల్లు, నాగమాంబాపురం, దామరమడుగు, పెనుబల్లి, తదితర గ్రామాలలో పీర్లు చావిడుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా పీర్లుకు భక్తులు నివేదనలు. పుష్పాలు సమర్పించుకున్నారు. ముస్లిం మత పెద్దలు పీర్లుకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అర్ధరాత్రి నుంచి వేకువజాము వరకు పీర్ల చావిడుల వద్ద అగ్ని గుండాలు సిద్ధం చేసి ఆదివారం వేకువజామునుంచి భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలు, ఉపవాసాలు, తడిబట్టలతో కుల మతాలకు అతీతంగా పెద్ద ఎత్తున పవిత్రంగా అగ్నిగుండ ప్రవేశం చేశారు.

ప్రగతి పథంలో కోవూరు నియోజకవర్గం

విడవలూరు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కోవూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తోందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చెముకుల కృష్ణ చైతన్య తెలిపారు. విడవలూరులో శనివారం జరిగిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఈస్టన్ చానల్ డీసీ చైర్మన్ పాశం శ్రీహరిరెడ్డి, నాయకులు చెముకుల శ్రీనివాసులు, చలంచర్ల కామేశ్వరి, శికుమార్, వాసు, మురళి పాల్గొన్నారు.

పెంచలస్వామికి ప్రత్యేక పూజలు

రాపూరు, జూలై 5 (ఆంధ్రజ్యోతి): పెంచలకోనలో లక్ష్మీనరసింహ స్వామి జన్మనక్షత్రం పురస్కరించుకుని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారికి చందనాలంకార సేవ, అభిషేకాలు, శాంతి హోమం చేపట్టారు. అనంతరం స్వర్ణగరుడ వాహనంపై స్వామివారిని కొలువుదీర్చి ఆస్థాన సేవ నిర్వహించారు. భక్తులకు ఉచిత ప్రసాదాలు, అన్నప్రసాదాలు అందించినట్లు ఆలయ ఉప కమిషనర్ పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

కృష్ణపట్నం దేవస్థానాల చైర్మన్‌గా మామిడాల

ముత్తుకూరు, జూలై 5 (ఆంధ్రజ్యోతి) : ముత్తుకూరు మండలం కృష్ణపట్నం గ్రామంలోని ప్రాచీన దేవ స్థానాలైన శ్రీ కామాక్షి సమేత మనుమ సిద్దేశ్వరస్వామి, వేణుగోపాల స్వామి దేవస్థానాల పాలక మండలి చైర్మన్‌గా కృష్ణపట్నం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మామిడాల శ్రీనివాసులను నియమించారు. చరిత్ర కలిగిన దేవ స్థానాలకు తనను చైర్మన్‌గా ప్రకటించిన సర్వేపల్లిత ఎమ్మెల్యే సోమి రెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రాచీన ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.



రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

వెంకటాచలం, జూలై 5 (ఆంధ్రజ్యోతి) : కృష్ణపట్నం పోర్టు రోడ్డుపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గూడూరుకు చెందిన అజయ్ కుమార్ గాయపడ్డాడు. బైక్‌పై ముత్తుకూరు నుంచి గూడూరుకు వస్తుండగా నాయుడుపాళెం పెట్రోల్ బంకు వద్ద ఆగి ఉన్న లారీ రోడ్డుపైకి రావడంతో బైక్ అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో అజయ్ గాయపడ్డాడు.

10న మెగా పేరెంట్స్ డే

మనుబోలు, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ఈనెల 10న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో తప్పకుండా మెగా పేరెంట్స్ డే నిర్వహించాలని ఇన్‌చార్జి ఎంఈవో వసంత కుమారి శనివారం తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో కూడా ఈ ఏడాది కొత్తగా అదేరోజున నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. తప్పకుండా పిల్లల తల్లులు హాజరు కావాలన్నారు. విద్యార్థుల ప్రగతి, ప్రతిభ గురించి ఉపాధ్యాయులు తల్లులతో చర్చిస్తారన్నారు. అలాగే ప్రభుత్వం జారీ చేసిన ప్రోగ్రెస్ కార్డులు అందిస్తారన్నారు. ఉపాధ్యాయులు వారి పాఠశాలల పరిధిలో గ్రామపెద్దలను, దాతలను, పూర్వ విద్యార్థులను ఆహ్వానించి, పాఠశాల అవసరాలను వారికి వివరించాలన్నారు. విద్యాశాఖ ద్వారా ప్రభుత్వం పిల్లలకు అందిస్తున్న పథకాలను తెలియజేయాలన్నారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	123
స్కిన్ చికెన్	224
స్కిన్‌లెస్	246

కోడిగుడ్ల ధర (100) : 570

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ.9,332
వెండి కిలో ధర	రూ. 1,11,100
వెండి ఒక గ్రాము	రూ.114.10

భక్తిశ్రద్ధలతో మొహర్రం ప్రార్థనలు

కావలి (టౌన్): మొహర్రం వేడుకల్లో భాగంగా శనివారం పట్టణ జెండా చెట్టు వద్దనున్న పీర్ల చావిడిలో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. పీర్ల చావిడి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, సోమశిల ప్రాజెక్ట్ కమిటీ మాజీ ఛైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు, టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు పోట్లూరు శ్రీనివాసులు పాల్గొని ప్రార్థనలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో ముజావర్లు, ఎస్‌కె రఫీ, మాజీ కౌన్సిలర్ మస్తాన్, అన్సర్, ఎస్‌కె రియాజ్, రహీం, హజరత్, కాకుటూరు రఫీ తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి పాటుపడిన ధన్యజీవి రామయ్య

కంచర్లకు నారా భువనేశ్వరితోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ప్రముఖుల నివాళులు

కందుకూరు, జూలై 5(ఆంధ్రజ్యోతి): ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్, సీనియర్ పాత్రికేయుడు కంచర్ల రామయ్యకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి నివాళులర్పించారు. గత నెల 19న రామయ్య పరమపదించగా శనివారం దశదిన కార్యక్రమం నిర్వహించడంతో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీకి చేరుకున్న ఆమె ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. రామయ్య సతీమణి ధనలక్ష్మి, కుమారులైన విజయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ కుప్పం నియోజకవర్గ ఇన్‌చార్జి కంచర్ల శ్రీకాంత్ చౌదరిలను పరామర్శించారు. ఆమెతో పాటు శ్రీకాళహస్తి, చిత్తూరు, ఒంగోలు, సంతనూతలపాడు, ఉదయగిరి ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్‌రెడ్డి, గురజాల జగన్మోహన్, దామచర్ల జనార్ధన్, బీఎన్ విజయ్‌కుమార్, కాకర్ల సురేష్, ఒంగోలు ఎస్సీ దామోదర్, పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ కామేపల్లి సీతారామయ్య, జిల్లా డెయిరీ మాజీ ఛైర్మన్ చల్లా శ్రీనివాసరావు, ఏపీయూ డబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, భాష్యం రామకృష్ణ, త్రివేణి విద్యాసంస్థల ఛైర్మన్ జీ. వీరేంద్రచౌదరి, ప్రతిభా విద్యాసంస్థల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు కుమారుడు గంటా రవితేజ, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నంనాయుడు, సినీ నటులు రఘుబాబు, దిల్ రమేష్, వివిధ రంగాల ప్రముఖులు, రామయ్య శిష్యులు, మిత్రులు, సన్నిహితులు, జర్నలిస్టులు నివాళులర్పించారు.



కంచర్ల రామయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నారా భువనేశ్వరి తదితరులు

పేదల కష్టాలు తెలిసిన సీఎం చంద్రబాబు

● కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి

దగదర్తి (బిట్రగుంట) జూలై 5 (ఆంధ్రజ్యోతి): పేదల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. దగదర్తి మండలం వెలుపోడు గ్రామ ప్రజలు కొన్నేళ్లుగా పోరాడుతున్న భూపట్టా పంపిణీ కార్యక్రమం తహసీల్దారు పీ.కృష్ణ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై 238 ఎకరాల భూమిని 238 మందికి పట్టాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014లో టీడీపీ ప్రభుత్వ పాలనలో భూముల పంపిణీ చేశారన్నారు. ప్రభుత్వం మారిన తరువాత స్థలం చూపించక పోవడంతో తరచూ గొడవలు జరుగుతుండేవని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో వెలుపోడు గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పార్టీలకు అతీతంగా పేదలకు భూములు చూపించామన్నారు. అంతే కాకుండా పొలాలకు సాగునీరు అందించేందుకు పంట కాలువలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపడుతున్నామన్నారు. దగదర్తి మండలంలోని పలుగ్రామాల్లో కూడా భూ పంపిణి కార్యక్రమం త్వరలో చేపట్టనునట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, మండల అధ్యక్షుడు హనుమంతరావులతో కలిసి వెలుపోడు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలను అందచేశారు. తురిమెర్ల గ్రామ పంచాయతీలో రూ. 15లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీపీ తాళ్ళూరు ప్రసాద్‌నాయుడు, స్థానిక టీడీపీ నేతలు జలదంకి శ్రీహరి నాయుడు, పులి శీనయ్య, కొండ్రెడ్డి గుణంరెడ్డి, హరికిశోర్‌రెడ్డి, పీ.మల్లికార్జునరెడ్డి, వడ్డే,వినయ్‌కుమార్, కే.శేషారెడ్డి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటక్రిష్ణారెడ్డి

త్యాగానికి ప్రతీక మొహర్రం : ఎమ్మెల్యే కావ్య

అల్లూరు: త్యాగానికి ప్రతీక మొహర్రం పండుగ అని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అన్నారు. శనివారం అల్లూరులోని మౌలాలీ దర్గా పీర్ల చావిడి, రాయాజి వీధిలోని పీర్లచావిడిలను ఆయన సోమశిల కమిటీ ఉపాధ్యక్షుడు బీద గిరిధర్‌తో కలిసి దర్శించుకున్నారు. కార్యక్రమంలో బండి శ్రీనివాసులురెడ్డి, మేడా కృష్ణారెడ్డి, నీలపరెడ్డి హరీష్‌రెడ్డి, ఊటు శ్రీకాంత్ రెడ్డి, అంబటి రాజేంద్ర, స్థానిక నాయకులు, దర్గా కమిటీ సభ్యులు, ముస్లీంలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ కార్మికుల ధర్నా

కావలి(టౌన్) 5 (ఆంధ్రజ్యోతి) సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు శనివారం డిపో వద్ద ధర్నా నిర్వహించారు. యూనియన్ కార్యదర్శి బుజ్జయ్య మాట్లాడుతూ ఆరు సంవత్సరాల నుంచి ఎటువంటి పదోన్నతి లేదని, చెల్లించాల్సిన గ్రాట్యుటీ తదితర బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు మాల్యాద్రి, సత్యానందం, రాంబాబు పాల్గొన్నారు.

నేడు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

కావలి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): డాక్టర్స్‌డే సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కావలి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం కావలి రెడ్‌క్రాస్ భవనంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఐఎంఏ కావలి శాఖ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కే సుబ్బారావు, డాక్టర్ గోపి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేస్తారని, అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

బాలుడిపై పోక్సో కేసు నమోదు

కొండాపురం, జూలై 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తూర్పుఎర్రబల్లి గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలుడిపై పోలీసులు శనివారం పోక్సో కేసు నమోదుచేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామంలోని ఓ మైనర్ బాలికను పాఠశాల బాత్‌రూములో బెదిరించి మైనర్ బాలుడు అత్యాచారం చేశాడన్నారు. సదరు బాలికకు ఇటీవల కడుపునొప్పి రావడంతో తల్లిదండ్రులు వైద్యశాలకు తీసుకువెళ్లగా వైద్యులు పరీక్షలు చేసి గర్భిణీ అని చెప్పడంతో కొండాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కావలి డీఎస్పీ శ్రీధర్, కలిగిరి సీఐ వెంకటనారాయణలు గ్రామంలో విచారించి మైనర్ బాలుడిపై పోక్సో కేసు నమోదుచేసినట్లు తెలిపారు.

రక్తదానంపై అవగాహన ర్యాలీ

కావలి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని రోటరీక్లబ్ ఆఫ్ కావలి ఆధ్వర్యంలో శనివారం రక్తదానంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక పాతూరు కృష్ణుడి బొమ్మ సెంటర్ నుంచి ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న రెడ్‌క్రాస్ రక్తకేంద్రం వరకు సాగిన ఈ ర్యాలీలో రోటరీక్లబ్, రెడ్‌క్రాస్ సభ్యులు శ్రీలక్ష్మీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు ఏ రమేష్‌రెడ్డి, కార్యదర్శి జీ రమేష్‌రెడ్డి, రోటరీ ఇంటర్నేషనల్ 3160 డిస్ట్రిక్ట్ కార్యదర్శి డాక్టర్ కే మాధవరెడ్డి, రోటరీక్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఉదయగిరి ఎమ్మెల్యే

లింగసముద్రం, జూలై 5 (ఆంధ్రజ్యోతి) : లింగసముద్రం పంచాయతీలోని జంపాలవారిపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు తోపూరి రమేష్, ఆయన సతీమణి జిల్లా టెలికం అడ్వయిజరీ బోర్డు సభ్యురాలు అనూషను ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పరామర్శించారు. గత నెలలో రమేష్ తండ్రి తోపూరి నరసింహం హత్యకు గురయ్యారు. దీంతో శనివారం రమేష్ స్వగృహానికి వచ్చిన ఎమ్మెల్యే సురేష్ వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి తన సంతాపాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వేముల గోపాలరావు, బొల్లినేని నాగేశ్వరరావు, జంపాల శివప్రసాద్, జంపాల శ్రీనివాసులు, కండే మాలకొండయ్య ఉన్నారు.

తూర్పుపాలెంలో సుపరిపాలన

కొండాపురం : మండలంలోని నేకునాంపేట పంచాయతీ తూర్పుపాలెం గ్రామంలో ఇంటింటికీ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం శనివారం జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇటింటికీ వెళ్లి ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీచేసి వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు సాయిపేట గ్రామంలో టీడీపీ నాయకుడు వల్లూరు వెంకటేశ్వర్లు తల్లి రాఘమ్మ ఇటీవల మరణించడంతో కుటుంబాన్ని పరామర్శించారు.

హడావుడిగా పెట్రోలుబంకు పనులు

ఎమ్మెల్యే ఆదేశాలతో నిలిపివేసిన అధికారులు

కందుకూరు, జూలై 5(ఆంధ్రజ్యోతి): తహసీల్దార్ కార్యాలయంలో పెట్రోలు బంకు ఏర్పాటు కోసం ఐవోసీ అధికారులు శనివారం హడావుడిగా పనులు ప్రారంభించారు. పట్టణ ప్రజలు, అభివృద్ధిమండలి ప్రతినిధులు ఆ పనులను అడ్డుకున్నా వారు లెక్కచేయకుండా పనులు చేస్తుండటంతో విదేశాల్లో ఉన్న ఎమ్మెల్యేకు సమాచారం అందించారు. ఆయన ఆదేశాలతో అధికారులు పనులు నిలిపివేయించారు. మాజీ ఎమ్మెల్యే దివి శివరాం నేతృత్వంలో అభివృద్ధి మండలి ప్రతినిధులు ఆందోళనలు చేయటమే గాక కలెక్టరు, రెవెన్యూమంత్రులను కలిసి సమస్యను వివరించారు. అయినా ఐవోసీ అధికారులు పనులు ప్రారంభించగా అధికారులు వద్దని చెప్పటంతో విధిలేక వెనుతిరిగారు.

393 పొగాకు బేళ్ల కొనుగోలు

కలిగిరి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): స్థానిక పొగాకు వేలం కేంద్రానికి శనివారం రైతులు మొత్తం 514 పొగాకు బేళ్లు అమ్మకానికి తీసుకొచ్చారు. వేలంలో తొమ్మిది కంపెనీల ప్రతినిధులు పాల్గొని 393 బేళ్లు కొనుగోలు చేశారు. నోబిడ్-96, ఆర్ఆర్-6, సీఆర్-15, జంపింగ్‌లాట్స్-4 కారణాలతో 121 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.280, కనిష్ఠ ధర రూ.160, సగటు ధర రూ.221.84గా నమోదైనట్లు వేలం నిర్వహణాధికారి శివకుమార్ తెలిపారు.

అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం పోరాడాలి

కావలి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని అంగన్‌వాడీ వర్కర్స్, అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ రెహనాబేగం తెలిపారు. ఈనెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కావలి పట్టణ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ మహాసభ శనివారం కావలి పట్టణ సీపీఎం కార్యాలయంలో కే. సుభాషిణీ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యూనియన్ జిల్లా కార్యదర్శి రెహనాబేగం మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పెంచలయ్య, రఘురావమ్మ, విజయలత, జ్యోతిలక్ష్మి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నూతన కార్యవర్గంతో జిల్లా కార్యదర్శి రెహనాబేగం

కావలి పట్టణ అంగన్‌వాడీ వర్కర్స్, అండ్ హెల్పర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవాధ్యక్షునిగా పసుపులేటి పెంచలయ్య, అధ్యక్షురాలిగా ఏ జయంతికుమారి, ఉపాధ్యక్షులుగా రఘురావమ్మ, కే సుభాషిణి, లక్ష్మి, ఎం ప్రభావతి, ప్రధాన కార్యదర్శిగా కే రుక్మిణీ, కార్యదర్శిగా కే విజయలత, సంయుక్త కార్యదర్శులుగా టీ. కళావతి, ఎన్ ధనలక్ష్మి, మణి రాజేశ్వరి కోశాధికారిగా కే. జ్యోతిలక్ష్మీతో పాటు 19 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

మహిళా సమస్యల పరిష్కారమే ప్రజాసత్తా లక్ష్యం

బిట్రగుంట, జూలై 5 (ఆంధ్రజ్యోతి): మహిళా సమస్యల పరిష్కారమే ప్రజాసత్తా ప్రధాన లక్ష్యమని ప్రజాసత్తా జాతీయ అధ్యక్షుడు పులగర శోభన్‌బాబు అన్నారు. బోగోలు ఆర్సీఎం చర్చి సమీప మైదానంలో ప్రజాసత్తా మండల కమిటీ సమావేశం శనివారం జరిగింది. శోభన్‌బాబు మాట్లాడుతూ ప్రజాసత్తా ఎటువంటి రాజకీయ పార్టీలకు సంబంధించింది కాదని, కుల, మత, జాతి బేదాలు లేకుండా పార్టీలకు అతీతంగా మహిళా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. మండల మహిళా అధ్యక్షులు పీ సునీత, ఉపాధ్యక్షులు వీ సుహాసిని, కార్యదర్శి ఆర్ శ్రీప్రియ, సహాయక కార్యదర్శి ఎ.జాలిని, కోశాధికారి కే.నిర్మల, కోఆర్డినేటర్ బీ.ఆదిలక్ష్మీలను ఎంపిక చేసినట్లు శోభన్‌బాబు తెలిపారు.

బాణసంచా పేలి యువకుడికి తీవ్ర గాయాలు

ఉదయగిరి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): మొహర్రం వేడుకల్లో భాగంగా పెద్ద పీరు ఊరేగింపులో బాణసంచా చేతిలో పేలి ఓ యువకునికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకొంది. వివరాల మేరకు.. సినిమాహాలు వీధికి చెందిన ఫైరోజ్ అనే యువకుడు పెద్ద పీరు ఊరేగింపులో బాణసంచాను కాలుస్తూ ప్రమాదవశాత్తు చేతిలో పేలి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అతన్ని వైద్యం కోసం స్థానిక వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం చెన్నైకు తరలించారు.

మాలకొండలో వినుకొండ ఎమ్మెల్యే

వలేటివారిపాలెం, జూలై 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామిని శనివారం వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. గర్భగుడిలో ప్రధాన ఉపఅర్చకులు గౌరీశంకర్ ఎమ్మెల్యేకు అష్టోత్తర ప్రత్యేక పూజలు చేశారు అనంతరం శాలువా, పూలమాలతో సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నరసింహస్వామి మహిమ కలిగిన దేవుడని తెలుసుకుని దర్శనానికి వచ్చినట్లు తెలిపారు. ఆయన వెంట ఆలయ డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్, కందుకూరు రూరల్ ఎస్ఐ బాలమహేంద్రనాయక్ పాల్గొన్నారు.

వైభవంగా పీర్ల గ్రామోత్సవం

వరికుంటపాడు (ఉదయగిరి రూరల్), జూలై 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తోటల చెరువుపల్లిలో నిర్వహిస్తున్న మొ హర్రం వేడుకల్లో భాగంగా శనివారం పీర్ల గ్రామోత్సవం నిర్వహించారు. అందులో భాగంగా బారాహిమాం, మౌలాలీ స్వామి పీర్లను ప్రత్యేకంగా అలంకరించి మేళతాళాలు, బాణాసంచా వేడుకల నడుమ గ్రామోత్సవం చేపట్టి పీర్లచావిడికి చేర్చారు. ఈ సందర్భంగా భక్తులు దారి పొడవునా కడవళ్లతో నీరు పోసి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే సాతువారిపల్లిలో ఖాశిం పీరును గ్రామోత్సవం నిర్వహించారు.



వరికుంటపాడు : గ్రామోత్సవంలో మౌలాలీస్వామి పీరు

●ఆత్మకూరు : పట్టణంలో మొహర్రం వేడుకలు శనివారం నిర్వహించారు. ఎల్ఆర్ పల్లిలోని పీర్ల చావిడిలో పీర్లను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ముస్లీం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య ప్రారంభించారు.

●అనంతసాగరం : మండలంలోని ముస్తాపురంలో మొహర్రం వేడుకల్లో భాగంగా శనివారం బంగారు పీరును ఊరేగించారు. ఈవేడుకను తిలకించేందుకు పలుగ్రామాల నుంచి భారీగా ప్రజలు తరలిరావడంతో గ్రామంలో సందడి నెలకొంది. బంగారుపీరును దర్శించుకొని కోరికలు కోరితే తీరుతాయని భక్తుల విశ్వాసం.

●సీతారామపురం : మండల కేంద్రంతో పాటు మండలంలోని తురకపాలెం, ఎగువపాలెం, నారాయణంపేట తదితర గ్రామాల్లో మొహర్రం వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. పీర్లను గ్రామాల్లోని వీధుల్లో ఊరేగించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాత్రి అగ్నిగుండ మహోత్సవం నిర్వహించారు. పోలీసులు బందోబస్తు చేపట్టారు.

సీసీ రోడ్లు, గోకులం షెడ్లకు బిల్లుల విడుదల

ఉదయగిరి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా ఉదయగిరి పంచాయతీరాజ్ సబ్ డివిజన్ పరిధిలోని ఎనిమిది మండలాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన సిమెంట్‌రోడ్లు, గోకులం షెడ్‌లకు ప్రభుత్వం బిల్లులు విడుదల చేసినట్లు పంచాయతీరాజ్ డీఈ సీహెచ్ మణికుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సీతారామపురం మండలానికి రూ. 58 లక్షలు, ఉదయగిరికి రూ.1.29 కోట్లు, దుత్తలూరుకు రూ.99 లక్షలు, వరికుంటపాడుకు రూ. 92 లక్షలు, వింజమూరుకు రూ.47 లక్షలు, కలిగిరికి రూ.1.50 కోట్లు, కొండాపురానికి రూ.84 లక్షలు, జలదంకికి రూ.1.10 కోట్ల పెండింగ్ బిల్లులు గుత్తేదారుల ఖాతాల్లో జమైనట్లు ఆయన తెలిపారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి రూ.7 లక్షల ఎంపీ నిధులు

ఉదయగిరి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని దిలావర్‌భాయ్ వీధి, షబ్బీర్ కాలనీలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి రూ.7 లక్షల ఎంపీ నిధులు మంజూరు చేసినట్లు మండల టీడీపీ కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న తెలిపారు. ఈసందర్భంగా ఆయన శనివారం విలేఖరులతో మాట్లాడుతూ ఈనెల 3న ఉదయగిరి పట్టణంలోని దిలావర్‌భాయ్ వీధిలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారన్నారు. ఇంటింటా కరపత్రాల పంపిణీలో భాగంగా షబ్బీర్ కాలనీ, దిలావర్‌భాయ్‌వీధి ప్రాంత వాసులు దీర్ఘకాలికంగా విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని వారి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఎంపీ వెంటనే జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన రూ.7 లక్షల నిధులను ఎంపీ లాడ్స్ నుంచి విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఎంపీ సూచించారన్నారు.

ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

సంగం, జూలై 5 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో పర్సన్ ఇన్‌చార్జ్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం సహకార సంఘం అభివృద్ధికి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సెక్రటరి దస్తగిరి, కార్యాలయ సిబ్బంది బాలకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

సోమశిల డ్యాం నీటిమట్టం

అనంతసాగరం జూలై 5 (ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శనివారం 211 క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా 30.290 టీఎంసీలు నిల్వ ఉంది. ఉత్తర కాలువకు 425, దక్షిణ కాలువకు 850, పెన్నాడెల్టాకు 3,300 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు.

పేదల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం : మంత్రి ఆనం

ఆత్మకూరు, జూలై 5 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం అని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన శనివారం ఆత్మకూరు మున్సిపాల్టీలోని వీవర్స్ కాలనీలో టీడీపీ శ్రేణులతో కలిసి పర్యటించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందించి, నేతన్నల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

●ఏఎస్ పేట: మండలంలోని కుప్పురుపాడు గ్రామంలో శనివారం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సుపరిపానలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు టీడీపీ మండల కన్వీనర్ అబ్బూరి రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ తిరిగి కరపత్రా లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ అబ్బూరి రమేష్‌నాయుడు, ఉపాధ్యక్షులు పులిమి సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు నరసింహరెడ్డి, షేక్ జిలానిబాషా, క్లస్టర్ ఇన్‌చార్జ్ హజరత్తయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆత్మకూరు వీవర్స్ కాలనీలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

●వింజమూరు : పట్టణంలోని పాత బస్టాండ్, వైశ్య బజార్ ప్రాంతాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొని గడపగడపకు వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సర్పంచ్ నల్లగొండ సృజన, సీనియర్ నాయకులు గణపం సుదర్శన్‌రెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, క్లస్టర్ యూనిట్, ఇన్‌చార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, పాల్గొన్నారు.

●చేజర్ల: ఎన్‌డిఏ కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు సాగుతున్నామని మండల టిడిపి అధ్యక్షుడు షేక్ సిరాజుద్దీన్ తెలిపారు. శనివారం మండలంలోని ఎన్‌వి కండ్రిక, కొలవ నాయుడుపల్లి గ్రామాలలో స్థానిక టిడిపి నాయకులతో కలసి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ నలబోతు శివకృష్ణ, టిడిపి నాయకులు అదినారాయణరెడ్డి, అచ్చాల నారాయణరెడ్డి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

●అనంతసాగరం: పేదలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని అనంతసాగరం మండల టీడీపీ అధ్యక్షుడు మెట్టుకూరు కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని ఉప్పలపాడు, పడమటి కంభంపాడు, సోమశిల గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ లక్ష్మీరెడ్డి, మాజీ సర్పంచు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

●సీతారామపురం : మండల తెలుగు యువత నాయకుడు పసుపులేటి వికాష్ బాబు, సరికొండు రవి ఆధ్వర్యంలో మండల పరిధిలోని గుండుపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువత నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ ప్రదానం

సంగం, జూలై 5 (ఆంధ్రజ్యోతి): మర్రిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ నరసింహామూర్తి శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం నుంచి శనివారం డాక్టరేట్ పట్టా పొందారు. ఈయన ప్రొఫెసర్ స్టాన్లీ జయకుమార్ పర్యవేక్షణలో సామాజిక శాస్త్ర విభాగంలో (మెడికల్ సోషియాలజీ) ప్రాణం నిలిపే ఆరోగ్య విద్య - అవయవ దానం - నెల్లూరు జిల్లా స్థితిగతులు అనే అంశంపై పరిశోధన చేసి పీహెచ్‌డీ సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. హెచ్‌ఎంను డీఈవో బాలాజీరావు, అధికారులు అభినందించారు.

సాయిబాబా ఆలయానికి బియ్యం వితరణ


ఉదయగిరి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బీసీ కాలనీ సమీపంలో ఉన్న సాయిబాబా ఆలయానికి నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా వెయ్యి కేజీల బియ్యాన్ని వితరణ చేశారు. ఈసందర్భంగా నెల్లూరు నుంచి ప్రత్యేక వాహనంలో బియ్యాన్ని ఆలయానికి తరలించి టీడీపీ నాయకుల సమక్షంలో నిర్వాహకులకు అప్పగించారు. ఈసందర్భంగా మండల టీడీపీ కన్వీనర్ బయ్యన్న మాట్లాడుతూ ఆలయ నిర్వాహకులు ఈనెల 10న గురుపౌర్ణమి సందర్భంగా తమవంతు సహాయ సహకారాలు అందించాలని ఎంపీని కోరారు. దీంతో ఆయన వెయ్యి కేజీల బియ్యం పంపారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రియాజ్, బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, ఉప్పుటూరి పెదవెంకటయ్య, పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌లో 96 కేసుల పరిష్కారం

ఉదయగిరి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయాధికారులు జే అంజయ్య, ఎస్ భారతీల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో 96 కేసులు పరిష్కారమయ్యాయి. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

ఆత్మకూరు, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే వరకు దశల వారీగా పోరాటం కొనసాగిస్తామని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తెలిపారు. స్థానిక ఆర్టీసీ డిపోవద్ద ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రెండవరోజు శనివారం ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీలో ఖాళీగా ఉన్న పదివేల పోస్టులను భర్తీచేయాలని డిమాండ్ చేశారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి మేకపాటి చిన్నారెడ్డి, డిపో అధ్యక్షుడు సయ్యద్ ఫకీర్‌షా, జాయింట్ సెక్రటరీ ఏ ప్రతాప్‌రెడ్డి, ట్రెజరర్ కె వెంకటేశ్వర్లు, గ్యారేజ్ సెక్రటరీ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ డిపో వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఆత్మకూరు, జూలై 5 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ ఒప్పంద కార్మికుల వేతనాలను పెంచి, సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలు, రిటైర్డ్ కార్మికులకు గ్రాట్యుటీ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జె నాగరాజు, బి హజరత్తయ్య, ఎం పెంచలయ్య, టి నాగరాజులు, ఎస్‌డి షఫీ, షేక్ సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ఏఎస్ పేట, జూలై 5 (ఆంధ్రజ్యోతి): గుంపర్లపాడు గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎంగా పనిచేస్తున్న పోతులూరయ్య, ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మోహన్‌రెడ్డి, భాస్కర్‌రావు, మురళీకృష్ణ, ఇస్మాయిల్, అంకయ్య, సూర్యనారాయణలు బదిలీపై వెళ్లడంతో శనివారం వారిని నూతన హెచ్‌ఎం నరసింహారావు ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
తిరుపతి
జిల్లా వార్తలు
ఆదివారం 6 జూలై 2025

అభివృద్ధి దిశగా అడుగులు

తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



రాజకీయమంటే దబాయింపు. రాజకీయమంటేనే దౌర్జన్యం. పోలీసు సహా సకల అధికార యంత్రాంగాలు పగ్గాలు చేతబట్టి ఆడే వికృత క్రీడే రాజకీయం.. అనేంతగా అయిదేళ్లు తిరుపతి నగరం మకిలిపట్టిపోయింది. కబ్జాలు, గంజాయి ముఠాలు, పండ్ల బండ్ల ముందూ చేతులు చాచే చిల్లర నాయకుల అరాచకాలతో వేగిపోయిన తిరుపతి ప్రజలు కూటమి విజయంతో ఏడాదిగా ఊపిరి పీల్చుకుంటున్నారు. పూర్వపు ప్రశాంతతను తిరుపతి నగరం అనుభవిస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికలు తెచ్చిన మార్పు ఇది. జనసేన అభ్యర్థిగా బరిలోకి దిగిన ఆరణి శ్రీనివాసులు జిల్లాలోనే అత్యధిక ఓట్ల మెజారిటీతో తిరుపతి ఎమ్మెల్యేగా గెలిచారు. స్థానికేతరుడు, వైసీపీ నుంచి వచ్చిన నాయకుడు అంటూ వ్యాపించిన అనుమానపు నీడలు ఈ ఏడాదిలో పటాపంచలయ్యాయి. ఆయన నిరంతరం నగరంలో జనం మధ్య తిరుగుతూ కనిపిస్తున్నారు. కూటమి పార్టీల్లోని చిరచిరలనూ దూకుడుతో గాక, నెమ్మదితనంతో అధిగమిస్తున్నారు. దబాయింపు స్థానంలో ప్లీజింగ్ రాజకీయాలను తిరుపతికి ఆయన పరిచయం చేస్తున్నారు. ఎన్నికలకు ముందూ, గెలిచిన తర్వాతా తిరుపతి అభివృద్ధికి ఎన్నో హామీలు ఇచ్చిన ఆరణి శ్రీనివాసులు ఈ ఏడాది కాలంలో సాధించినవేమిటి? తిరుపతి నియోజకవర్గంలోని ప్రజలు ఎమ్మెల్యేగా ఆయన నుంచి ఏం కోరుతున్నారు? రెండో ఏడాది లక్ష్యంగా ఏ అంశాలను నిర్దేశించుకున్నారు... తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఏడాది పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్....

- 6వ పేజీలో

10న మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్


వివరాలు వెల్లడిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి(కలెక్టరేట్), జూలై 5(ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా ఈ నెల 10వ తేదీన పేరంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నామని కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. కలెక్టరేట్‌లో శనివారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలల్లో ఈ కార్య క్రమం నిర్వహించనున్నట్లు వివరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య పరస్పర అవగాహన కోసమే ఈ కార్యక్రమం చేపడుతున్నామని వివరించారు. విద్యార్థులకు హోలీస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్టులు ఇవ్వనున్నట్లు తెలిపారు. తల్లి పేరుతో విద్యార్థుల చేత మొక్కలు నాటిస్తామని వెల్లడించారు. ఆధార్ అప్‌డేట్ కాని వారికి ఈ నెల 10వ తేదీన తల్లికి వందనం కింద నగదు జమ చేస్తామన్నారు. పాఠశాలల విలీనానికి సంబంధించి మాట్లాడుతూ గత ఏడాది రేషనలైజేషన్ పద్ధతిన 534 పాఠశాలలను విలీనం చేశామని, ప్రతి పంచాయతీలో ఒక మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఎక్కడా పాఠశాలలను మూసివేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐవో రాజశేఖర్ పాల్గొన్నారు.

మహానగరికి అడుగులు

గ్రేటర్ తిరుపతి దిశగా ప్రతిపాదనలు

- చంద్రగిరి, విమానాశ్రయం వరకు విస్తరణ
- సీఎం ప్రత్యేక చొరవ
- ప్రణాళికలకు సిద్ధమవుతున్న యంత్రాంగం



తిరుపతి- ఆంధ్రజ్యోతి

గ్రేటర్ తిరుపతి. 15 ఏళ్లుగా ఈ పేరు వింటూనే ఉన్నాం. 2007లో తిరుపతి మున్సిపాల్టీ నుంచి నగరపాలక సంస్థ (కార్పొరేషన్)గా అవతరించినప్పుడు గ్రేటర్‌పై వార్తలు వినిపించాయి. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రేటర్ అంశం మరోసారి తెరపైకి వచ్చినప్పటికీ సాధ్యపడలేదు. ఈసారి అలాకాదు. తిరుపతిని గ్రేటర్ చేసేందుకు చంద్రబాబు పట్టుబట్టి కూర్చున్నారు. ఆ దిశగా అధికార యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తున్నారు. దాదాపు 5 లక్షల జనాభా ఉన్న తిరుపతి పరిధిని 10లక్షల వరకు పెంచి గ్రేటర్‌గా మార్చాలని చెబుతున్నట్లు తెలిసింది. అయితే 10 లక్షల జనాభా అంటే పరిధి మరీ ఎక్కువవుతుందని, అధికారుల పర్యవేక్షణ కష్టమవుతుందన్న ఆలోచన కూడా ఉంది. దీంతో 7లక్షల జనాభాతో గ్రేటర్ ప్రతిపాదనలు తయారు చేసేందుకు అధి కా ం యంత్రాంగం కసరత్తు మొదలుపెట్టనుంది. తిరుపతి నుంచి పడమర వైపు చంద్రగిరి వరకు, తూర్పు వైపు రేణిగుంట విమానాశ్రయం (మంగళం, కరకంబాడి తదితర ప్రాంతాలతో) వరకు గ్రేటర్ పరిధిలోకి తీసుకురానున్నారు.

> "తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి చాలా తక్కువ. పరిధి పెంచకపోతే అభివృద్ధి సాధ్యం కాదు. కార్పొరేషన్ పరిధి పెంచేలా నివేదిక ఇస్తాం. ఇటీవల తిరుపతి పర్యటనకు వచ్చిన పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్ కూన రవికుమార్ మీడియాతో చెప్పిన మాట. కలెక్టర్ వెంకటేశ్వర్, నగర కమిషనర్ మౌర్య ఇతర అధికార యంత్రాంగంతో తిరుపతి కార్పొరేషన్‌పై కమిటీ సమీక్షించింది. అందులో గ్రేటర్ తిరుపతిపై సీఎం చంద్రబాబు సుముఖంగా ఉన్నారని, అందుకు సంబంధించిన కసరత్తు మొదలవుతుందని చర్చించినట్టు తెలిసింది."

తిరుపతి పురపాలక నేపథ్యం

1886 ఏప్రిల్ 4న తిరుపతి మున్సిపాలిటీ ఏర్పాటైంది. 2007 మార్చి 3న నగరపాలక సంస్థగా అవతరించింది. 2013 జూలై 25న ఎమ్మార్‌పల్లె, రాజీవ్‌నగర్, తిమ్మినాయుడుపాళెం పంచాయతీలను కలుపుకుని విస్తరించింది. రెండేళ్ల క్రితం శెట్టిపల్లి విలీనమైంది. శెట్టిపల్లి మినహా 50 డివిజన్లను తిరుపతి కార్పొరేషన్ కలిగి ఉంది. గ్రేటర్ అయితే మరో 30 డివిజన్లు వరకు వచ్చే అవకాశముంది.

సీఎం పర్సనల్ ఇంట్రెస్ట్

మౌర్య, నగర కమిషనర్

వైజాగ్, విజయవాడ తరహాలో తిరుపతిని అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబు వ్యక్తిగతంగా శ్రద్ధ చూపుతున్నారని నగర కమిషనర్ మౌర్య అన్నారు. ఇటీవల జరిగిన పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ సమావేశంలో తిరుపతి విస్తరణ అంశం తెరపైకి రావడంతో 'ఆంధ్రజ్యోతి' కమిషనర్‌ను ఆరా తీసింది. తిరుపతి నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలంటే స్థలం సరిపోదు. భవిష్యత్తు అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే పట్టణీకరణ అయిన ప్రాంతాలను కలుపుకుని గ్రేటర్ తిరుపతిగా మార్చే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. మరో రెండేళ్లలో తిరుపతి గ్రేటర్ కాబోతోందని ఆమె స్పష్టం చేశారు.

రేపటి నుంచి ఏపీ ఈఏపీ సెట్ కౌన్సెలింగ్

- 18 వరకు వెబ్ ఆప్షన్ల నమోదు
- పాలిటెక్నిక్‌లో హెల్ప్‌లైన్ సెంటర్

తిరుపతి(విద్య), జూలై 5(ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్, అగికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు(ఈఏపీసెట్) సోమవారం నుంచి కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. 16వ తేదీ లోపల ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. 17 వరకు దరఖాస్తుల వెరిఫికేషన్ జరుగనుంది. 10 నుంచి 18వ తేదీ ఆన్‌లైన్‌లో ఆప్షన్లు ఎంపిక చేసుకుని ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. మార్పులుంటే 19న మార్చుకునే వీలుంది. 22న సీట్లు కేటాయిస్తారు.

ఈ జాగ్రత్తలు అవసరం

వెబ్ ఆప్షన్ల నమోదులో జాగ్రత్తగా వ్యవహరించాలి. నచ్చిన కోర్సులు, కళాశాలలను ముందుగానే ప్రాధాన్యతా క్రమంలో జాబితాను సిద్ధం చేసుకోవాలి. దాని ఆధారంగా ఆప్షన్లు నమోదు చేయాలి. విద్యార్థుల సౌకర్యార్థం స్థానిక ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో హెల్ప్‌లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. అనుమానాల నివృత్తికి జిల్లా హెల్ప్‌లైన్ సెంటర్‌లో నేరుగా గాని, 94925 26080లో గాని సంప్రదించవచ్చు.

కోడ్‌ల అంశంలో జాగ్రత్త

పలు ఇంజనీరింగ్ కళాశాలల షార్ట్‌ఫాంలు వేరే ఇతర కళాశాలల పేర్లవలే ఉంది. కోరుకున్న కళాశాలలకు కాకుండా మరో కళాశాలకు ఆప్షన్ నమోదయ్యే ప్రమాదముంది. ఉదాహరణకు వేలూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కోడ్ వీఐటీ ఏపీ కాగా... వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కోడ్ వీవీఐటీగా విట్‌ను తలపింపజేస్తుంది. ఇలాంటి వాటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి.

అప్‌లోడ్ చేయాల్సిన సర్టిఫికెట్లు

ఈఏపీ సెట్ ర్యాంకు కార్డు, హాల్‌టికెట్, టెన్త్, ఇంటర్ ఇంటర్ మార్కుల లిస్టులు, ఆరవ తరగతి నుంచి ఇంటర్ వరకు స్టడీ సర్టిఫికెట్లు, టీసీ, ఆదాయ ధ్రువీకరణ పత్రం, రిజర్వేషన్ ఆధారిత సర్టిఫికెట్, ఏడు సంవత్సరాల రెసిడెన్స్ సర్టిఫికెట్.

ఐఐటీలో ముగిసిన అంతర్జాతీయ సదస్సు

- నిర్మాణ రంగంలో అభివృద్ధికి దోహదపడే అంశాలపై చర్చ
- 12 దేశాల నుంచి 550 మంది ప్రతినిధుల హాజరు


సమావేశంలో మాట్లాడుతున్న ఐఐటీ డైరెక్టర్ సత్యనారాయణ

ఏర్పేడు, జూలై 5(ఆంధ్రజ్యోతి): ఐఐటీ ప్రాంగణంలో ఐసీసీఎంఎస్(ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ కన్‌స్ట్రక్షన్ మెటీరియల్స్ అండ్ స్ట్రక్చర్స్) ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ సదస్సు శనివారం ముగిసింది. నిర్మాణ రంగంలో స్థిరత్వం, దోహదపడే అంశాలపై చర్చించారు. 12 దేశాల నుంచి 550మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. సమగ్ర నిర్మాణాలు - పదార్థాల సమన్వయం(సినర్జీ ఆఫ్ మెటీరియల్స్ అండ్ స్ట్రక్చర్స్) అనే అంశంపై జరిగిన ఈ సదస్సులో 10 ప్లీనరీ ఉపన్యాసాలు, 21 కీలక ప్రసంగాలు, 427 సాంకేతిక పత్రాల ప్రదర్శనలు, 113 పోస్టర్ సెషన్లు నిర్వహించారు. తక్కువ కార్బన్ సిమెంటు, డిజిటల్ కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ, నిర్మాణ ఆరోగ్య నిఘా వంటి ప్రధాన అంశాలపై చర్చ జరిగింది. ముగింపు సమావేశంలో ఐఐటీ డైరెక్టర్ కేఎన్ సత్యనారాయణ ప్రసంగించారు. ఉత్తమ పత్రాలకు అవార్డులు అందజేశారు. సదస్సు నిర్వాహకురాలు ప్రొఫెసర్ బిజిలీ బాలకృష్ణన్ ఈ సదస్సు ద్వారా స్థిరమైన ఘన నిర్మాణ పదార్థాల అవసరం, డిజిటల్ ఫ్యాబ్రికేషన్ ప్రాముఖ్యం, విధాన రూపకల్పనలో సెక్టార్ల మధ్య సహకారం, యువ పరిశోధకుల పాత్ర వంటి నాలుగు కీలక విషయాలు స్పష్టమయ్యాయని తెలిపారు. జేఎస్‌డబ్ల్యూ, రామ్‌కో సిమెంట్స్, సికా, లారస్ అండ్ టూబ్రో వంటి ప్రాయోజక సంస్థలు ఈ కార్యక్రమ నిర్వహణలో సహకరించాయన్నారు. ముగింపు సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.


విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

రేషన్‌కార్డుల్లో మార్పుచేర్పులకు 55,095 దరఖాస్తులు

తిరుపతి(నేరవిభాగం), జూలై 5(ఆంధ్రజ్యోతి): జిల్లాలో కొత్తగా రేషన్ కార్డుల కోసం వేలాది దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఎక్కువ భాగం పేర్లు చేర్చడానికి వచ్చినవే ఉన్నాయి. కొత్తగా వివాహమైన మహిళలు, పుట్టిన పిల్లలను చేర్పించాలని కోరారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కొత్త కార్డులు జారీ చేయకుండా, కుటుంబ సభ్యులను చేర్చాలని కోరినా పట్టించుకోకుండా కాలం వెళ్లదీసిన విషయం విదితమే. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేందుకు, మార్పులు, చేర్పులు అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో జిల్లా వ్యాప్తంగా 55,095 దరఖాస్తులు వచ్చాయి. వాటిని పరిశీలించిన అధికారులు 25,044 దరఖాస్తులు అర్హమైనవిగా గుర్తించారు.

వచ్చిన దరఖాస్తుల వివరాలు

రేషన్ కార్డుల్లో అడ్రస్‌ల మార్పు: 2,486
ఆధార్ సీడింగ్ సవరణ కోసం: 654
చౌకదుకాణాల రెన్యూవల్ కోసం: 4
రేషన్ కార్డుల్లో పేర్లు చేర్చడానికి : 38,727
పేర్లు తొలగించడానికి: 1,354
కొత్త కార్డుల కోసం దరఖాస్తు చేసిన వారు: 7,258
కార్డుల విభజన కోసం వచ్చినవి: 4,577
ప్రభుత్వానికి సరెండర్ చేసిన కార్డులు: 35


ఇరు పార్టీలతో మాట్లాడి రాజీ కుదుర్చుతున్న జడ్జీలు

లోక్ అదాలత్‌లో 2,208 కేసుల పరిష్కారం

తిరుపతి(నేరవిభాగం), జూలై 5(ఆంధ్రజ్యోతి): జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తులు కోరారు. తిరుపతి కోర్టు ప్రాంగణంలో శనివారం మూడవ అదనపు జిల్లా జడ్జి గురునాథ్, ఐదవ అదనపు ఫ్యామిలీ కోర్టు జడ్జి రాంగోపాల్ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. వివిధ కేసులకు సంబందించి ఇటు కక్షిదారులు, అటు ఫిర్యాదుదారుల మధ్య రాజీ కుదిర్చి శాంతియుతంగా కేసులు పరిష్కారం చేశారు. జాతీయ లోక్ అదాలత్ కోసం కోర్టు ఆవరణలో ఎనిమిది బెంచీలు ఏర్పాటు చేశారు. ప్రతి బెంచ్‌కు ఒక జడ్జిని నియమించారు. ఇందులో సివిల్, క్రిమినల్, వివాహ సంబంధ తగాదాల్లో ఉన్న కేసులు, మోటరు వాహనాల పరిధిలో వున్న కేసులు పరిష్కారమయ్యాయి.

5,098 కేసుల పరిష్కారం

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో 5,098 కేసులు పరిష్కారమయ్యాయి. పీఎల్‌సీఎస్ 140తోపాటు వాయల్పాడులో 41, తిరుపతిలో 2208, తంబళ్లపల్లెలో 96, శ్రీకాళహస్తిలో 267, సత్యవేడులో 188, పుత్తూరులో 34, పుంగనూరులో 60, పీలేరులో 69, పలమనేరులో 202, పాకాలలో 132, నగరిలో 102, మదనపల్లెలో 44, కుప్పంలో 62, చిత్తూరులో 1453 కేసులు పరిష్కారమయ్యాయి.

రేపటి నుంచి ఈసెట్ వెబ్ ఆప్షన్ల నమోదు

తిరుపతి(విద్య), జూలై 5(ఆంధ్రజ్యోతి): డిప్లొమా ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ విద్యార్థులు బీటెక్, బీఫార్మా కోర్సుల్లో చేరేందుకు నిర్వహించే ఈసెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ 7వ తేదీ నుంచి ప్రారంభం కానుందని తిరుపతి ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ వై.ద్వారకానాథరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి విద్యార్థులు తమకు ఇష్టమైన కళాశాలలు, కోర్సులను వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.

ఎస్వీయూ దూరవిద్యా కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల

- ఈనెల 7 నుంచి ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రారంభం

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జూలై 5 (ఆంధ్రజ్యోతి): ఎస్వీ యూనివర్సిటీ దూరవిద్యా కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నెల 7వ తేదీ నుంచి ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఎంఏ (తెలుగు, ఇంగ్లిషు, ఎకనమిక్స్, హిస్టరీ, సోషియాలజీ, సోషియల్ వర్క్), ఎమ్మెస్సీ (ఫిజిక్స్, కెమిస్ట్రీ, జువాలజీ, బోటనీ, మ్యాథమెటిక్స్, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్), ఎంకాం (ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్), ఎంఎల్‌ఐఎస్‌సీ (లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్), ఎంబీఏ (బిజినెస్ అడ్మినిస్ట్రేషన్), డిప్లొమో (ఇండస్ట్రియల్ రిలేషన్స్ అండ్ పర్సనల్ మేనేజ్‌మెంట్, గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్) కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవచ్చు. ఎస్వీయూసీడీవోఈ.ఏసీ.ఇన్.. వెబ్‌సైట్ చూడవచ్చునని ఎస్వీయూ దూరవిద్యా డైరెక్టర్ ఊకా రమేష్‌బాబు తెలిపారు.

రూ.50 లక్షల బంగారం చోరీ

- రూ.3లక్షల నగదు కూడా..
- నాయుడుపేట మార్కెట్ సెంటర్‌లో ఘటన


చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ చెంచుబాబు

నాయుడుపేట టౌన్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేట మార్కెట్ సెంటర్ సమీపంలోని ఓ ఇంట్లో పట్టపగలే భారీ చోరీ జరిగింది. సుమారు రూ.50 లక్షల విలువైన బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. బాధితుల కథనం మేరకు.. మార్కెట్ సెంటర్ సమీపంలో నివసిస్తున్న గంగినేని హరీంద్రనాయుడు-సునీత దంపతులు శనివారం ఉదయం 10 గంటలకు ఇంటికి తాళాలు వేసుకుని గూడూరులో జరిగే ఓ శుభకార్యానికి వెళ్లారు. రాత్రి 8 గంటల సమయంలో తిరిగి ఇంటికి వచ్చారు. తాళాలు పగిలిపోయి ఉండడాన్ని గుర్తించారు. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలోని 55 సవర్ల బంగారు ఆభరణాలు, రూ.3 లక్షల నగదు, మరికొన్ని వెండి వస్తువులు కనిపించలేదు. స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. హరీంద్రనాయుడు కుటుంబానికి సన్నిహితంగా ఉండే వెంకటాద్రి-సునీత దంపతులు 25 సవర్ల నగలు, 2.50 లక్షల నగదును హరీంద్రనాయుడు ఇంట్లో దాచి ఉంచాలని ఇచ్చి ఉన్నారు. ఈ క్రమంలో మొత్తం చోరీ జరిగింది. చోరీ జరిగిన ఇంటిని డీఎస్పీ చెంచుబాబు, అర్బన్ సీఐ బాబీ పరిశీలించారు. వివరాలు నమోదు చేసుకున్నారు.



బాలు రచించిన గేయం

మహారాష్ట్ర తెలుగు పాఠంగా
మన బాలు గేయం



కయ్యూరి బాలసుబ్రహ్మణ్యం

శ్రీకాళహస్తి, జూలై 5(ఆంధ్రజ్యోతి): తొట్టంబేడు మండలం దిగువసాంబయ్యపాళెం ఫౌండేషన్ పాఠశాల ఉపాధ్యాయుడు, కవి, రచయిత, మిమిక్రీ కళాకారుడు కయ్యూరు బాలసుబ్రహ్మణ్యం రాసిన గేయానికి మహారాష్ట్ర ప్రభుత్వ తెలుగు పాఠ్యాంశంలో చోటు దక్కింది. ఈ సంవత్సరం ఒకటో తరగతి బాలభారతి తెలుగు వాచకంలో బాలు రాసిన సీతాకోకచిలుక గేయాన్ని పాఠ్యాంశంగా ప్రచురించింది. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ.. తాను రాసిన గేయం మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి తెలుగు విద్యార్థులకు పరిచయం చేస్తూ పాఠ్యాంశంగా తీసుకురావడం చాలా ఆనందంగా ఉందన్నారు.

16న శ్రీవారి ఆలయంలో ఆణివార ఆస్థానం

తిరుమల, జూలై 5 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి ఆలయంలో 16వ తేదీన ఆణివార ఆస్థానం జరగనున్న నేపథ్యంలో ముందురోజైన 15వ తేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం(ఆలయ శుద్ధి) కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ రెండు ఉత్సవాల నేపథ్యంలో స్వయంగా వచ్చే ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. 14, 15 తేదీల్లో సిఫార్సు లేఖలను తీసుకోబోమని స్పష్టం చేసింది. ఆణివారం ఆస్థానం రోజున ఆలయంలోని బంగారు వాకిలిలో సర్వభూపాల వాహనంలో ఉత్సవమూర్తులను కొలువుదీరుస్తారు. అలాగే మరోపీఠంపై స్వామి సర్వసైనాధ్యక్షుడైన విష్వక్సేనులస్వామి దక్షిణాభిముఖంగా వేంచేపు చేస్తారు. అనంతరం ఆలయంలోని మూలవిరాట్టుకు, ఉత్సవమూర్తులకు ప్రత్యేకపూజలు, ప్రసాదాలు నివేదిస్తారు. తర్వాత శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు తమ తలకు శ్రీవారి పాదవస్త్రంతో 'పరివట్టం' (చిన్నపట్టుగుడ్డ) కట్టుకుని స్వామివారి ద్వారా బియ్యపు దక్షిణ స్వీకరించి 'నిత్యైశ్వర్యో భవ' అని స్వామిని ఆశీర్వదిస్తారు. తర్వాత అర్చకులు పెద్ద, చిన్నజీయర్ స్వాములకు, టీటీడీ తరపున ఈవోకు 'లచ్చన' అను తాళపు చెవి గుత్తిని వరుస క్రమంలో కుడి చేతికి ఇచ్చి, 'రూపాయి' హారతి, చందనం, తాంబూలం, తీర్థం, శఠారి మర్యాదలు చేస్తారు. అనంతరం ఈ తాళపు చెవి గుత్తిని శ్రీవారి పాదాల వద్ద ఉంచడంతో ఆణివార ఆస్థానం ముగుస్తుంది.


శ్రీవారి దర్శనానికి 14 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 14 గంటల సమయం పడుతోంది. శనివారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్-2లో 31 కంపార్టుమెంట్లు, నారాయణగిరిలో 9 షెడ్లలో సర్వదర్శన భక్తులు నిండిపోయారు. క్యూలైన్ కృష్ణతేజ సర్కిల్ వరకు వ్యాపించింది. వైకుంఠం క్యూకాంప్లెక్స్-1లో 6 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

గురువారం హుండీ ఆదాయం: రూ.3.53 కోట్లు

శుక్రవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 70,011

తలనీలాలు సమర్పించినవారు: 28,496



ప్రోగ్రెస్ రిపోర్ట్

హామీ స్థానికులకు శ్రీవారి దర్శనం పునరుద్ధరిస్తాం.

అమలు: ప్రతినెలా రెండో మంగళవారం స్థానికులకు దర్శనం ఏర్పాటు జరిగింది.

హామీ నిజమైన టీడీఆర్ బాండ్ల లబ్ధిదారులకు న్యాయం చేస్తాం.

అమలు: బాండ్ల జారీలో అవకతవకలపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది. ప్రస్తుతం 207 మందికి బాండ్లు అందజేశారు. దశలవారీగా విచారించి మిగిలిన వారికి కూడా బాండ్లు ఇస్తామని చెబుతున్నారు.

హామీ శెట్టిపల్లి సమస్యను పరిష్కరిస్తాం.


అమలు: కలెక్టర్ వెంకటేశ్వర్, కమిషనర్ మౌర్యలు చొరవ తీసుకుని చర్చలు జరిపారు. శెట్టిపల్లి సమగ్రాభివృద్ధికి అన్ని పక్షాల అంగీకారం లభించింది. త్వరలోనే శెట్టిపల్లి భూ బాధితులకు ప్రోసీడింగ్స్ అందుతాయని చెబుతున్నారు.

హామీ అర్ధాంతరంగా వదిలేసిన తాతయ్యగుంట గంగమ్మ ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేస్తాం.

అమలు: టీటీడీ సహకారంతో రూ.10కోట్లతో గంగ జాతరలోపు ఆలయాన్ని పూర్తిచేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చారు.

హామీ ప్రశాంత తిరుపతిగా మారుస్తాం

అమలు: కూటమి అధికారంలోకి వచ్చాక తిరుపతి ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.అరాచకాలు, దౌర్జన్యాలు తగ్గాయి.కబ్జాల భయం తగ్గింది.



తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఈ ఏడాది కాలంలో ఏం చేశారు? ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేరాయి? పెండింగ్‌లో ఉండిపోయిన సమస్యలపై ఆయన ఏమంటున్నారు? శాసనసభ్యుడిగా ఆరణి శ్రీనివాసులును గెలిపించిన తిరుపతి నగర ప్రజలు ఆయన నుంచి ఏం కోరుతున్నారు? రెండో ఏడాదిలో తిరుపతి నగరం అభివృద్ధికి ఏం చేయదలచుకున్నారు?.. అనే ప్రశ్నలకు సమాధాన సమాహారమే ఇది..

- కథనం, ఇంటర్వ్యూ : తిరుపతి, ఆంధ్రజ్యోతి

ఏడాదిలో ఏం చేశారు?

ప్రశాంత తిరుపతి సాధించాం!

● తిరుమల ప్రక్షాళన ప్రారంభం ● శెట్టిపల్లి సమస్య సెటిల్ ● గంగమ్మగుడి పూర్తి చేశాం

వైసీపీ పాపం తిరుపతి స్మార్ట్‌కు శాపం

కేంద్ర ప్రభుత్వం విడుదలచేసే స్మార్ట్ సిటీ నిధులకు మ్యాచింగ్ గ్రాంట్‌గా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి. వైసీపీ హయాంలోని ఐదేళ్లలో పైసా కూడా ఇవ్వలేదు. స్మార్ట్‌సిటీ గడవుపూర్తయింది. ఇక కేంద్ర ప్రభుత్వ నిధులు నిలిచిపోయాయి. దీంతో ప్రధానమైన మున్సిపల్ పరిపాలన భవనం, మల్టీలెవల్ కార్ పార్కింగ్, క్రికెట్ స్టేడియం వంటి పనులు ఆగిపోయాయి. వీటిని పూర్తి చేయాలి. నిరుపయోగంగా ఉన్న స్థలాన్ని విక్రయించి వచ్చే నిధులతో మున్సిపల్ కార్యాలయాన్ని పూర్తిచేయాలని భావిస్తే.. దానిమీద వైసీపీ దుష్ప్రచారం చేసింది. త్వరలోనే తగు నిర్ణయంతీసుకుని పరిపాలన భవనాన్ని పూర్తిచేస్తాం.

'ఆంధ్రజ్యోతి'తో కలిసి జీవకోన ముఖచిత్రం మార్చాం



'అక్షరమే అండగా..పరిష్కారమే అజెండగా' నినాదంతో 'ఆంధ్రజ్యోతి'నిర్వహించిన సదస్సు ద్వారా తిరుపతి జీవకోన ముఖచిత్రం మార్చాం. నా సొంత నిధులతో జీవకోన ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రెండు ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేశాను. మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా దాదాపు రూ.1.20లక్షలతో సీసీ రోడ్లు, డ్రైన్లు, ప్యాచ్ వర్కులు పూర్తి చేశాం. ఇచ్చిన హామీ మేరకు పోలీస్ అవుట్ పోస్టును కూడా ప్రారంభించాం. ఇవికాకుండా మరో రూ.52.30లక్షల పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం. తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) రూ.35లక్షలతో జీవకోన వద్ద గల లెప్రసీ కాలనీలో రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసింది.

హామీ అంతర్గత రోడ్లు నిర్మిస్తాం. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం.

అమలు: గత వైసీపీ ప్రభుత్వం కార్పొరేషన్ నిధులను ఖాళీ చేసింది. పైగా కాంట్రాక్టర్లకు రూ.80కోట్లకు పైగా బకాయి పెట్టారు. కూటమి ప్రభుత్వం కాంట్రాక్టర్లకు దశలవారీగా బిల్లులు చెల్లిస్తూనే ఈ ఏడాదిలో దాదాపు రూ.30కోట్లతో 267 అభివృద్ధి పనులను చేపట్టారు. కొత్తరోడ్లు, ప్యాచ్ వర్కులు, కాలువల్లో పూడికతీత, తాగునీటి పైపులైన్ల మరమ్మతులు వంటి పనులు జరిగాయి. మరో రూ.17కోట్లతో 45 పనులు టెండరు దశలో ఉన్నాయి.

హామీ అధికారంలోకి వచ్చాక తిరుమలను ప్రక్షాళన చేస్తాం.

అమలు: తిరుమల నుంచి సీఎం చంద్రబాబు ఆదేశంతో ఇప్పటికే ప్రక్షాళన ప్రారంభమైంది. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణలు జరుగుతున్నాయి. వీఐపీ బ్రేక్ దర్శనాలు క్రమబద్ధీకరించాం. అన్నప్రసాదాలు నాణ్యత పెంచాం. లడ్డూ రుచి పెరిగింది.



ప్రజల ప్రశ్నలు - ఎమ్మెల్యే జవాబులు



? తిరుపతిలో డ్రైనేజీ వ్యవస్థ పాతికేళ్లకన్నా కిందటిది. చిన్నవానకే కాలువలు పొంగిపొర్లుతున్నాయి. గతంలోనూ దీన్ని ఎవరూ పట్టించుకోలేదు. మీరైనా తిరుపతి డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళనకు పూనుకోండి ఎమ్మెల్యేగారూ.

- ఎం.బాబు, జీవకోన

! 1999లో టీడీపీ హయాంలోనే అప్పటి సీఎం నారా చంద్రబాబు నాయుడు తిరుపతికి యూడీఎస్‌ను తీసుకొచ్చారు. నగరం విస్తరించింది. యూడీఎస్ పైపుల సామర్థ్యం కన్నా ఎక్కువగా మురుగునీరు ప్రవహించడం వలన మ్యాన్ హోల్స్ తెరుచుకుంటున్నాయి. యూడీఎస్ రీవ్యాంప్‌కు రూ.80కోట్లు అవసరం. నగర పాలక సంస్థ నిధులు సరిపోవు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కేంద్ర నిధులు తీసుకొచ్చి యూడీఎస్‌ను రీవ్యాంప్ చేస్తాం. ఈ ఏడాదిలోనే నిధులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. తిరుపతి యూడీఎస్‌ను కేంద్ర ప్రభుత్వ ప్రజారోగ్య, పర్యావరణ ఇంజనీరింగ్ సంస్థ (చెప్కో) అడ్వైజర్ కమిటీ ప్రతినిధులు ఇటీవల పరిశీలించారు. కమిషనర్ మౌర్య ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

- ఆరణి శ్రీనివాసులు, ఎమ్మెల్యే

ఈ ఏడాది ఇవి చేస్తా!

ఎమ్మార్‌పల్లెలో మరో 2 వాటర్ ప్లాంట్లు: జేఎంసీ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్లను జీవకోనలో ఏర్పాటు చేసిన విధంగా ఎమ్మార్ పల్లెలో కూడా మరో 2 ఏర్పాటు చేయబోతున్నాం.

తిరుపతిలో ప్రభుత్వ కాలేజీలు: తిరుపతిలో ఇప్పటివరకు ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కాలేజ్ లేదు. టీటీడీ ఆధ్వర్యంలో మాత్రమే కళాశాలలు ఉన్నాయి. అందుకే ప్రభుత్వ కాలేజీలు అవసరమని కోరాం.



బలిజ భవన్ పూర్తి చేస్తాం: బలిజ భవన్‌కోసం గతంలోనే చంద్రబాబు స్థలం, తుడా నుంచి నిధులు కేటాయించారు. పునాదులు కూడా వేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు నిలిపివేశారు. బలిజ భవన్ కోసం ప్రభుత్వంతో మాట్లాడి దాతల ద్వారానైనా పూర్తిచేయాలన్న ఆలోచనలో ఉన్నాం.

ఆర్టీసీ మోడల్ బస్టాండు: త్వరలో పునాది వేయనున్నాం. పీపీపీ పద్ధతిలో రూ.550 కోట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మాణం జరగనుంది.





? పలుసార్లు రిజిస్ట్రేషన్లు జరిగి తర్వాత హఠాత్తుగా 22ఏ (నిషేధిత జాబితా)లో పెట్టడం వలన క్రయ, విక్రయాలకు చేసుకోలేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. దీనిపై మీరు తగిన నిర్ణయం తీసుకునేలా ప్రయత్నించండి ఎమ్మెల్యే గారూ.

- డాక్టర్ ఎన్.ధర్మయ్య, రిటైర్డ్ అధికారి

! రాజకీయ కక్షతోనే వైసీపీ హయాంలో కొన్ని ప్రాంతాల్లో 22ఏ (నిషేధిత జాబితా)లో పెట్టి భూ హక్కును కోల్పోయేలా చేశారు. దీని వలన అక్కరకు అమ్ముకోవాలంటే అడ్డంకిగా మారుతోంది. 22ఏ జాబితాలో ఉన్న వాటిని దశలవారీగా తొలగిస్తున్నాం. ఇటీవలే గంగమ్మ గుడి ప్రాంతాన్ని తొలగించి వారికి ఊరటకలిగించాం.

- ఆరణి శ్రీనివాసులు, ఎమ్మెల్యే



? తిరుపతికి తూర్పువైపున ఒక్క అన్న క్యాంటీన్ కూడా లేదు. కార్మికులు ఎక్కువగా ఉండేది ఇక్కడే. ఈ ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లు పెడతామని మీరు ఇచ్చిన హామీని గుర్తు చేస్తున్నాను.

- సుబ్రమణ్యం నాయుడు, సత్యనారాయణపురం

! తిరుపతిలో 4 అన్న క్యాంటీన్లున్నాయి. మరో 3 అవసరమని సీఎంను కోరాను. సానుకూలంగా స్పందించారు. కార్మిక, శ్రామిక వర్గం ఎక్కువగా ఉండే ఆటోనగర్, జీవకోన, లీలామహల్ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటుచేయనున్నాం.

- ఆరణి శ్రీనివాసులు, ఎమ్మెల్యే



? ఎమ్మెల్యేగారూ.. తిరుపతిలో 'ఫుడ్ కోర్టు' ఏర్పాటు చేస్తామని చెప్పారు. మళ్లీ ఆ ప్రస్తావన రావడం లేదు?

- పార్థసారథి, కొర్లగుంట

! ఈట్ స్ట్రీట్స్ ఏర్పాటుచేసేందుకు కమిషనర్ మౌర్యతో కలసి పలు వీధులు పరిశీలించాం. శ్రీనివాసం సమీపంలో ప్రయోగాత్మకంగా ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నాం. త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తాం.

- ఆరణి శ్రీనివాసులు, ఎమ్మెల్యే

నేడు ప్రపంచ జూనోసిస్ డే



ప్రేమ సరే.. జాగ్రత్త సుమా..!

జంతువుల నుంచి వ్యాధులు సోకే ప్రమాదం ● టీకాలు వేయించడంలో అలసత్వం వద్దు

జంతువుల మీద చాలామందికి మక్కువ ఉంటుంది. ప్రేమతో దగ్గరకు చేరదీసి పెంచుతుంటారు. కాలక్షేపం..కాపలా..ఆత్మీయత.. ఒంటరితనం..హోదా...కారణమేదైనా జీవన గమనంలో ఈ మిత్రజీవుల ప్రాధాన్యం పెరిగింది. ఆధునిక సమాజంలో ఇంట్లో ఓ పెంపుడు జంతువు సాధారణమైంది. ఈ జాబితాలో శునకాలదే సింహభాగం. అవగాహనతో వీటిని సాకకపోతే కొన్ని వ్యాధులు సంక్రమించే అవకాశముందని వెటర్నరీ వైద్య నిపుణులు చెబుతున్నారు. జంతువులు, పక్షుల నుంచి మనుషులకు..మన నుంచి పక్షులు, జంతువులకు 150 రకాల హానికర వ్యాధులు(జూనోసిస్) సంక్రమించే ప్రమాదముంది.

- తిరుపతిరూరల్, ఆంధ్రజ్యోతి

వ్యాధులెలా సంక్రమిస్తాయంటే..

జంతువులు కరిచినా, సరిగా ఉడకని మాంసం, పాలు, గుడ్లు, ఇతర ఆహార పదార్థాలు తిన్నా జూనోసిస్ వ్యాధులు సోకుతాయి. సాధారణ జ్వర లక్షణాలతో మొదలై.. ఒక్కోసారి ప్రాణాంతకంగా మారే ప్రమాదమూ ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రేబిస్, లెప్టోస్పైరా, ఆంత్రాక్స్, బ్రూసెల్లోసిస్, నిఫా, టీబీ, బర్డ్‌ఫ్లూ తదితరాలు. పశువులు, పందులు, ఎలుకలు, వీధి కుక్కల నుంచి ఈ వ్యాధులు వ్యాపిస్తాయి. బ్యాక్టీరియా, పరాన్నజీవులు, వైరస్‌ల ద్వారా సంక్రమిస్తాయి.

రేబిస్‌తో ప్రాణాలకు ముప్పు

ఎక్కువ మంది ఇళ్లలో కుక్కలను పెంచుతుంటారు. రేబిస్ సోకిన కుక్క లాలాజలం నుంచి మనుషులకు ఆ వ్యాధి సోకుతుంది. వ్యాధి సోకిన మొదటిదశలో జ్వరం, తలనొప్పి, దురద, అనారోగ్యం, ఉద్రేకం, నోటి నుంచి చొంగకారడం, కళ్లల్లో నీరుకారడం, మింగలేకపోవడం, మూర్ఛ తదితర లక్షణాలు కనిపిస్తాయి. రెండో దశలో అపస్మారక స్థితికి చేరుకుని ప్రాణాలు పోయే పరిస్థితి వస్తుంది. మనుషులు, జంతువులను పిచ్చికుక్క కరిచిన వెంటనే గాయాన్ని కార్బాలిక్ సోపు లేదా సబ్బుతో కనీసం పదిసార్లు శుభ్రంగా కడగాలి. వెంటనే వైద్యుడిని సంప్రదించి చికిత్స అందించాలి. కుక్క కరచిన రోజు నుంచి బాధితుడికి 28రోజుల్లో 5సార్లు టీకాలు వేయించాలి. తర్వాత ఏడాదికోసారి వేయించాలి. 3నెలలు పైబడిన కుక్కలకు టీకాలు తప్పనిసరి. తర్వాత ఏటా క్రమం తప్పకుండా వేయించాలి.

జ్వర లక్షణాలుంటే సంప్రదించండి



నగరాల్లో ఎక్కువమంది కుక్కలను పెంచుకుంటున్నారు. ఆరోగ్యవంతమైన వాటినే కొనుగోలు చేయాలి. మనం తినే ప్రతీది దానికి పెట్టకూడదు. వైద్యులను సంప్రదించి ఆహారం పెట్టాలి. వీటికి కూడా కిడ్నీ, మధుమేహం తదితర సమస్యలు ఉంటాయి. పరిశుభ్రంగా ఉంచాలి. రెండు రోజులపాటు తీవ్రమైన జ్వర లక్షణాలు కనిపిస్తే పరీక్షలు చేయాలి. వెటర్నరీ క్లినికల్ కాంప్లెక్స్‌లో కుక్కలు, ఇతర జంతువులకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్నాం. అవసరమైతే వైద్యచికిత్స చేస్తున్నాం. ఆస్పత్రిలో స్కానింగ్ లాంటివి కూడా ఉన్నాయి.

- వి.వైకుంఠరావు, వీసీసీహెడ్, ఎస్వీ వెటర్నరీ కళాశాల



నేడు ఉచిత వ్యాక్సిన్ క్యాంపు

తిరుపతి తాతయ్యగుంట వెటర్నరీ కళాశాలలోని నగర పశువైద్య ఆసుపత్రిలో ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం 9 గంటలకు పెంపుడు జంతువులకు(కుక్కలు, పిల్లులు) ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేయనున్నారు. దీన్ని జంతు ప్రేమికులు సద్వినియోగం చేసుకోవాలని రాలేని వారు సోమ, మంగళవారాల్లో కూడా వచ్చి వ్యాక్సినేషన్ వేయించుకోవచ్చునని సూచించారు.

- పి.జగపతిరామయ్య, అసోసియేట్ డీన్

50 ఎర్రచందనం దుంగల పట్టివేత

● ఓ స్కూటీని ఢీకొనడంతో పట్టుబడ్డ వాహనం



పట్టుబడ్డ ఎర్రచందనం దుంగలు

నాయుడుపేట టౌన్, జూలై 5 (ఆంధ్రజ్యోతి) : అక్రమంగా ఓ కారులో తరలిస్తున్న 50 ఎర్రచందనం దుంగలను అగ్నిమాపక సిబ్బంది పట్టుకున్నారు. ఈ సంఘటన నాయుడుపేటలో చోటుచేసుకుంది. పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడు గ్రామానికి చెందిన శ్రీనివాసులు అగ్నిమాపకశాఖ కార్యాలయం సమీపంలో ఓ ఇంటివద్ద వాచ్‌మన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. శనివారం ఉదయం 5 గంటల సమయంలో స్కూటీని అగ్నిమాపకశాఖ కార్యాలయం వద్ద పెడుతుండగా అదే సమయంలో వెంకటగిరి నుంచి చెన్నైకు ఎర్రచందనంతో వెళ్తున్న కారు వేగంగా వచ్చి స్కూటీని ఢీకొంది. అదే సమయంలో శ్రీనివాసులు గాయపడగా స్కూటీ బాగా దెబ్బతింది. పక్కనే ఉన్న అగ్నిమాపక సిబ్బంది కేకలు వేస్తూ శీనయ్య వద్దకు వచ్చి ఆయనను లేపి పక్కన కూర్చోబెట్టే సమయంలో ఎర్రచందనం తరలిస్తున్న వాహనంలో ఉన్న వారు అక్కడ నుంచి వాహనాన్ని వదిలి ఉడాయించారు. అగ్నిమాపక సిబ్బంది ఎర్రచందనం వాహనాన్ని అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. గాయపడ్డ శీనయ్యను ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. పట్టుబడ్డ ఎర్రచందనం వాహనానికి ఉన్న నెంబరు తప్పు ఉండటంతో వాహనం ఇంజన్‌కు ఉన్న నెంబరును రోడ్డు రవాణాశాఖ అధికారులకు పంపి కారు యజమాని తెలుసుకునేందుకు అటవీశాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారు. పట్టుబడ్డ ఎర్రచందనం, వాహనంతో కలిపి రూ.10 లక్షలు విలువ ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎర్రచందనాన్ని వెంకటగిరి అటవీశాఖ కార్యాలయానికి తరలించారు.

128 గ్రాముల బంగారాన్ని గదిలో మర్చిపోయిన భక్తులు

● తిరిగి భక్తులకు అప్పగించిన టీటీడీ అధికారులు

తిరుమల, జూలై 5(ఆంధ్రజ్యోతి) : శ్రీవారి దర్శనం కోసం వచ్చి గదిలో మర్చిపోయిన 128 గ్రాముల బంగారు ఆభరణాలను టీటీడీ రిసెప్షన్ అధికారులు తిరిగి భక్తులకు అప్పగించారు.తమిళనాడు రాష్ట్రం మధురై పట్టణానికి చెందిన శివానందన్ కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం తిరుమలకు వచ్చారు. కాప్రి వకుళామాత గెస్ట్‌లో 5వ నెంబరు గదిని అద్దెకు తీసుకున్నారు. శ్రీవారి దర్శనం ముగించుకుని శనివారం తిరుగుప్రయాణ హడావుడిలో 128 గ్రాముల బంగారు ఆభరణాలను గదిలోనే మర్చిపోయారు. గదిని శుభ్రం చేసేందుకు వెళ్లిన తుకారాం సోమ మందాకర్, వెంకటముని వాటిని గుర్తించి టీటీడీ రిసెప్షన్ అధికారులకు అందజేశారు. ఆభరణాలు మర్చిపోయామని తిరిగి వచ్చిన భక్తుల నుంచి వివరాలు సేకరించిన అనంతరం పద్మావతి విచారణ కార్యాలయం సూపరింటెండెంట్లు కుమారస్వామి, భాస్కరనాయుడు ఆ ఆభరణాలను తిరిగి శివానందన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సుమారు రూ.12 లక్షల విలువైన బంగారు అభరణాలు తిరిగి అప్పగించిన అధికారులకు, సిబ్బందికి శివానందన్ ధన్యవాదాలు తెలిపారు. అలాగే నిజాయితీగా బంగారు ఆభరణాలను అప్పగించిన గెస్ట్‌హౌస్ సిబ్బందిని అధికారులు అభినందించారు.



ట్రేడింగ్ యాప్ పేరుతో మోసం

● రూ.34 లక్షలు పోగొట్టుకున్న ప్రైవేటు ఉద్యోగి

తిరుపతి(నేరవిభాగం), జూలై 5(ఆంధ్రజ్యోతి): ట్రేడింగ్ యాప్‌నకు ఆకర్షితుడై ఒక ప్రైవేటు ఉద్యోగి రూ.34 లక్షలు పోగొట్టుకున్న ఘటన శనివారం తిరుపతి రూరల్‌లో చోటు చేసుకుంది. సీఐ చిన్న గోవిందు వివరాల మేరకు.. తారకరామానగర్‌కు చెందిన వ్యక్తి హైదరాబాదులోని సీసీసీ డిజిటల్ ఇండియా కంపెనీలో టెక్నికల్ ట్రైనర్‌గా పనిచేస్తున్నాడు. ఈ ఏడాది ఏప్రిల్ 23న అతనికి అమెరికన్ సెంచరీ ఇన్వెస్ట్‌మెంటు పేరుతో వాట్సాప్ కాల్ వచ్చింది. తమ ట్రేడింగ్ యాప్‌లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించారు. కొన్ని లింకులు పంపారు. వాటి ద్వారా అతను రూ.34 లక్షలు ట్రాన్స్‌ఫర్ చేశారు. రూ.1.5 కోట్ల లాభాలు వచ్చాయని, ఈ మొత్తాన్ని విత్‌డ్రా చేసేందుకు ఇంకా రూ.28 లక్షలు చెల్లించాలని కోరారు. మోసపోయానని గ్రహించిన బాధితుడు వెంటనే 1930కు ఫోన్ చేసి, ఫిర్యాదు చేశాడు. శనివారం తిరుపతి రూరల్ సీఐను ఆశ్రయించడంతో కేసు నమోదు చేశారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న బస్సు

● ఒకరి మృతి, 15 మందికి గాయాలు

రేణిగుంట, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ఆగి ఉన్న లారీని బస్సు ఢీకొనడంతో ఒకరు మృతి చెందారు. 15 మంది గాయపడ్డారు. అమరరాజా పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగులను పిచ్చాటూరు, నారాయణవనం నుంచి శనివారం ఉదయం విధులకు తీసుకొచ్చే క్రమంలో రెండు బస్సులు పోటీపడ్డాయి. మర్రిగుంట సమీపంలోని నారాయణ కళాశాల వద్ద రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఒక బస్సు ఢీకొంది. ముందు సీటులో కూర్చుని ఉన్న మహాలక్ష్మి(25) అక్కడికక్కడే మృతి చెందగా బస్సులో ఉన్న 15 మంది ఉద్యోగులు గాయపడ్డారు. పరిశ్రమ నిర్వాహకులు ఘటనా స్థలానికి గాయపడిన వారిని అమరా హాస్పిటల్‌కు తరలించారు. డీఎస్పీ శ్రీనివాసరావు, ఎస్ఐ అరుణ్‌కుమార్ సిబ్బందితో ప్రమాద స్థలికి పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందతున్న క్షతగాత్రులను తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి పరామర్శించారు.



ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ అరుణ కుమార్

మాబడి ఇక్కడే ఉండాలి



నాయుడుపేట, జూలై 5 (ఆంధ్రజ్యోతి) :మా కాలనీలోనే మాబడి ఉండాలటూ విద్యార్థులు, తల్లిదండ్రులు నిరసన తెలియజేశారు. పట్టణంలోని చంద్రబాబుకాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో 3, 4, 5 తరగతుల విద్యార్థులను తుమ్మూరు మెయిన్ పాఠశాలలో కలపడంతో ఆమేరకు మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు నిరసన తెలియజేశారు. సీఐటీయూ నాయకులు ముకుంద మాట్లాడుతూ చంద్రబాబుకాలనీలోనే తరగతులు ఉండేలా చూడాలని కోరారు.

మంత్రి లోకేశ్‌కు స్వాగతం పలికేందుకు తరలిరండి

గూడూరు, జూలై 5 (ఆంధ్రజ్యోతి): మంత్రి నారా లోకేశ్ నెల్లూరు పర్యటనకు ఆదివారం రాత్రి రానున్నారని స్థానిక పోటుపాళెం కూడలి వద్ద ఆయనకు స్వాగతం పలికేందుకు నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శీలం కిరణ్‌కుమార్, నెలబల్లి భాస్కర్ రెడ్డి, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, దశరథరామిరెడ్డి, వాటంబేడు శివకుమార్, నరసింహులు, ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, వెంకటేశ్వర్లురాజు, రాజశేఖర్‌రెడ్డి, మట్టం శ్రావణి, దుద్దా రాఘవరెడ్డి, పెంచలయ్య, కల్పన పాల్గొన్నారు.

విద్యుత్‌చార్జీల భారాన్ని తగ్గించాలి

గూడూరు, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం సర్‌చార్జీల పేరుతో పెంచిన విద్యుత్‌చార్జీలను తగ్గించాలని జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్ కోరారు. శనివారం స్థానిక టవర్‌క్లాక్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్‌మీటర్లను వెంటనే తొలగించాలన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శశికుమార్, సీవీఆర్‌కుమార్, రమేష్, నారాయణ, యాకోబు, రాఘవయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

రాజీమార్గమే రాజమార్గం



మాట్లాడుతున్న ఏడవ అదనపు జిల్లా జడ్జి వెంకటనాగపవన్

గూడూరు, జూలై 5 (ఆంధ్రజ్యోతి): రాజీమార్గమే రాజమార్గమని ఏడవ అదనపు జిల్లా జడ్జి వెంకటనాగపవన్ అన్నారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. రాజీ కుదుర్చుకునేందుకు వచ్చి వారి కేసులను పరిశీలించి పలు సివిల్, క్రిమినల్ తదితర కేసులను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి బీవీ.సులోచనారాణి, న్యాయవాదులు ఉమాశంకర్, అరవ పార్వతయ్య, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, మెహబూబ్‌బాషా, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ



గూడూరు అర్బన్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): స్థానిక వీరభద్రస్వామి ఆలయంలో శనివారం రెడ్‌సంస్థ ఆధ్వర్యంలో ఇన్నర్‌వీల్‌క్లబ్, ఆంధ్ర మహిళామండలి సహ కారంతో దివ్యాంగులకు నిత్యావసరాలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రోహిణి మాట్లాడుతూ దివ్యాంగులకు చేయూతనందించేలా ప్రతినెలా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మాధురి, లక్ష్మీ, స్నేహలత, సుధీర్, శ్రీధర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు : ఎమ్మెల్యే

వెంకటగిరి, జులై 5 (ఆంధ్రజ్యోతి) : జగన్ ఐదేళ్ల అసమర్థ పాలనతో ఖజానా ఖాళీ అయిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని 11వ వార్డు రాణీపేటలో ఇంటింటికీ తిరిగి సుపరిపాలన కరపత్రాలను పంపిణీ చేసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాజేశ్వరరావు, కేవీకే ప్రసాద్ నాయుడు, విశ్వనాథనాయుడు, గంగాధర్, సత్యనారాయణ, రాజేశ్వరరావు, ఆనంద్, మల్లికార్జునరావు, పరుచూరి నరసయ్య నాయుడు పాల్గొన్నారు.

రైల్వేగేటు వద్ద ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు చర్యలు తీసుకుంటాం

సూళ్లూరుపేట, జూలై 5 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద కచ్చేరివీధిలోని రైల్వేగేటు వద్ద ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే విజయశ్రీ తెలిపారు. రైల్వేగేటు దక్షిణవైపు నుంచి వచ్చే రోడ్డులో అండర్ బ్రిడ్జికి తెచ్చిన సిమెంట్ దిమ్మెలను అడ్డంగా పెట్టి ఉండడంతో గేటువేసి తీసినప్పుడు ద్విచక్ర వాహనదారులు అటువైపు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె స్పందించి శనివారం రైల్వేగేటు పరిసరాలను పరిశీలించారు. రైల్వే అధికారులతో మాట్లాడి రోడ్డుకు అడ్డంగా ఉన్న సిమెంట్ దిమ్మెలను తొలిగిస్తామన్నారు. టీడీపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట రమేష్, ఏజీ కిషోర్, అలవల శ్రీనివాసులు, గాడి నారాయణరెడ్డి, రమణయ్య, అలీబాయ్, మురళిరెడ్డి, పర్వత రెడ్డి చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

ఏడుగురిపై దాడి కేసు నమోదు

పెళ్లకూరు, జూలై 5 (ఆంధ్రజ్యోతి) : పునబాక గ్రామానికి చెందిన యాగాని బెన్నీపై అదే గ్రామానికి చెందిన ఏడుగురు దాడి చేసిన ఘటనలో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు. శుక్రవారం గ్రామంలో నెలకొన్న వివాదాల కారణంగా పెళ్లకూరులో ఉన్న బెన్నీపై వెంకటసుబ్బయ్య, నరసయ్య, రాజేష్, యుగంధర్, నిఖిల్, శ్రీనివాస్, సుమన్ దాడి చేయడంతో కేసు నమోదు చేసినట్లు వివరించారు.

ఎమ్మార్పీఎస్ కమిటీల ఏర్పాటు

చిట్టమూరు, జులై 5 (ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు చిట్టమూరు ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి కంటేపల్లి మస్తానయ్య తెలిపారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి వర్ల దేవదాసు మాదిగ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో కమిటీలను ఏర్పాటు చేశారు. తిరుపతి జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, రివి మాదిగ, మహేష్ పాల్గొన్నారు.

ఘనంగా మొహర్రం వేడుకలు

కోట, జూలై 5 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని గోవిందపల్లి, కేశవరం గ్రామంలో 3వ రోజు అయిన శనివారం మొహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాల్లో యువకులు పీర్లు ఎత్తుకొని గుమటాలతో గ్రామోత్సవం నిర్వహించారు. గోవిందపల్లిలో పలువురు భక్తిశ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం చేశారు.

పలు కేసుల రాజీ

కోట, జూలై 5 (ఆంధ్రజ్యోతి): కోట జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలోని పలు మండలాలకు సంబంధించిన సివిల్, క్రిమినల్ కేసులు నాయుడుపేటలో జరిగిన మెగా లోక్ అదాలత్‌లో రాజీపడినట్లు స్థానిక కోర్టు అధికారులు శనివారం తెలిపారు. కోటలో క్రిమినల్ కేసులు 10, చిట్టమూరులో క్రిమినల్ కేసులు 9, వాకాడులో క్రిమినల్ కేసులు 12 వంతున రాజీపడ్డారు. అదే విధంగా ఎస్‌పిటి 1, డీవీఎసీ 1, మెయింటినెన్స్ కేసు 1, బ్యాంక్ కేసులు 7 వంతున రాజీపడినట్లు వివరించారు. ఆయా కేసులు నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జి మీనాక్షిసుందరి సమక్షంలో రాజీ అయ్యాయని తెలియ జేశారు.

లోక్ అదాలత్‌లో 5,359 కేసుల పరిష్కారం

నెల్లూరు (లీగల్), జూలై 5 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నెల్లూరు జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన లోక్‌అదాలత్‌లో మొత్తం 5,359 కేసులు పరిష్కరించగా, పరిహారం కింద రూ.3,85,45,373లు చెల్లించేలా నిర్ణయించారు. నెల్లూరులో 4,133, కావలిలో 191, ఉదయగిరి 93, ఆత్మకూరు 153, కోవూరు 198, గూడూరు 204, కోట 47, సూళ్లూరుపేట 98, వెంకటగిరి 122, నాయుడుపేటలో 120 కేసులను పరిష్కరించారు. నెల్లూరులోని జిల్లా కోర్టు భవనం అవరణలో నిర్వహించిన లోక్ అదాలత్‌ను జిల్లా ప్రధాన న్యాయాధికారి శ్రీనివాస్ ప్రారంభించారు.

పంచాయతీ భవనం ప్రారంభం

సూళ్లూరుపేట, జూలై 5 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట మండలంలోని ఎన్‌వీకండ్రిగ పంచాయతీ సర్వారెడ్డి కండ్రిగలో రూ.15 లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. ఎంపీపీ అల్లూరు అనిల్‌రెడ్డి, సర్పంచ్ ప్రియదర్శిని, టీడీపీ నాయకులు శంకరయ్య, బుజ్జయ్య, కో-ఆప్షన్ సభ్యులు సుకుమార్, ఎంపీడీవో మురళికృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి నుంచే చెత్త సేకరణ

సూళ్లూరుపేట, జూలై 5 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఇలుపూరు పంచాయతీలో శనివారం ఎంపీడీవో మురళికృష్ణ ఆధ్వర్యంలో ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ కార్యక్రమరం చేపట్టారు.

రైతులకు 9 గంటల విద్యుత్

పెళ్లకూరు, జూలై 5 (ఆంధ్రజ్యోతి) : పంటల సాగుచేస్తున్న రైతులకు 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని ఎస్పీడీసీఎల్ టెక్నికల్ డైరెక్టర్ గురువయ్య అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని కప్పగుంటకండ్రిగ గ్రామంలోని విద్యుత్ ఉప కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈఈ శ్రీనివాసులు, డిప్యూటీ ఈఈ వరప్రసాద్‌రెడ్డి, ఏఈఈ సురేష్‌బాబు, శివశంకర్

సుపరిపాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

చిల్లకూరు, జూలై 5 (ఆంధ్రజ్యోతి): సుపరిపాలనను అందించడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని రామారెడ్డిపాళెం గ్రామంలో ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ సుపరిపాలన పేరిట ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించడంతోపాటు పేదలకు సంక్షేమ పథకాలను అందిస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందన్నారు. గాడితప్పిన రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతోందన్నారు. ఇచ్చిన మాట



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్

ప్రకారం పెన్షన్‌ను రూ. 4వేలుకు పెంచడంతోపాటు ఒకటో తేదీన లబ్దిదారుల ఇంటికే పెన్షన్ అందిస్తున్నామన్నారు. దీపం పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ సిలిండర్లు, తల్లికివందనం అమలు చేశామన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగులకు నిరుద్యోగభృతి అందిస్తామని వివరించారు. అనంతరం పంచాయతీలో రూ.28 లక్షతో నిర్మించిన సీసీ రోడ్లును, రూ. 40లక్షలతో నిర్మించిన బహుళ ప్రయోజనాల సౌకర్య గోదామును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, నెల్లటూరు చిరంజీవి, గుండాల లీలావతి, పచ్చా వెంకటేశ్వర్లునాయుడు, అన్నం మునిశేఖర్ గౌడ్, నెల్లటూరు సుప్రజ, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పేటేటి చంద్రనీల్, వినయ్‌కుమార్‌రెడ్డి, జానకిరామిరెడ్డి, సతీష్‌రెడ్డి, పిచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే విజయశ్రీ

సూళ్లూరుపేట, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. శనివారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మతకాముడి, ఉగ్గుముడి గ్రామాల్లో పరిశీలికులు జడ్ శివప్రసాద్, టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటా తిరిగి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల గురించి వివరించే కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చినమాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు ఒక్కొక్కటిగా నెరు వేరుస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రమణ్యం మాట్లాడుతూ సీఎం చంద్రబాబు గాడి తప్పిన పాలనను గాడిలో పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొక్కు శంకరయ్య, గాడి నారాయణ రెడ్డి, జక్కా బాలయ్య, శ్రీనివాసుల రెడ్డి, సుబ్రమణ్యం, తిరుపాల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఉగ్గుముడిలో సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ, పక్కనే పరిశీలకులు శివప్రసాద్, మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రమణ్యం టీడీపీ నాయకులు

ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

● ఎస్పీడీసీఎల్ టెక్నికల్ డైరెక్టర్ గురవయ్య

నాయుడుపేట టౌన్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీడీసీఎల్ టెక్నికల్ డైరెక్టర్ గురవయ్య అన్నారు. నాయుడుపేట విద్యుత్ శాఖ ఈఈ కార్యాలయంలో శనివారం సాయంత్రం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ అంతరాయాలు, వాటికి గల కారణాలు, అధికలోడ్‌లు, పలు అంశాలపై అధికారులతో చర్చించి పలు సలహాలు, సూచనలు అందజేశారు. వ్యవసాయ సర్వీసులు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం ద్వారా ఏర్పాటు చేసే సూర్యశక్తి విద్యుత్‌ను వినియోగించాలని తెలిపారు. పెళ్లకూరు మండలంలోని కేజీ కండ్రిగ 33/11 కేవీ సబ్ స్టేషన్, మేనకూరు 220 కేవీ సబ్ స్టేషన్, నాయుడుపేట మండలం అన్నమేడు 33 కేవీ సబ్ స్టేషన్‌లను టెక్నికల్ డైరెక్టర్ గురవయ్య తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీనివాసులు, ఏడీఈలు వరప్రసాద్‌రెడ్డి, శేఖర్, రవిచంద్ర, ఏఈలు శివశంకర్, హరికృష్ణ, అనిల్, ఏఏవో శ్రీలత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపీఎస్పిడీసీఎల్ టెక్నికల్ డైరెక్టర్ గురవయ్య

కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన

డక్కిలి, జులై 5 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. శనివారం ఆయన మండలంలోని మిట్టవడ్డిపల్లి, కమ్మపల్లి గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో నిర్వహించారు. మొదట మిట్టవడ్డిలో రూ.60 లక్షల వ్యయంతో నిర్మించిన తారు రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్ సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పారు. వెంకటగిరి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎండీవో గుణశేఖరరెడ్డి, ఎంఈవో జగదీష్ బాబు, ఎస్ఐ శివశంకర్, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు జన్ని రమణయ్య, మాజీ జడ్పీటీసీ ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి, రాష్ట్ర బ్లయిండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు పచ్చారి నరసయ్య నాయుడు, నాయకులు డక్కిలి చంద్రారెడ్డి, పీపీ చౌదిరి. పోకూరు రమేష్, ఆరికట్ల శ్రీరాములు, దుగ్గి వెంకటేశ్వర్లు, వంశీ పాయసం గోపాల్, పెంచలయ్య, బీజేపీ నాయకులు యోగేశ్వరరావు, గుండాలు తదితరులు పాల్గొన్నారు.



మిట్టవడ్డిపల్లిలో తల్లికి వందనం అందిందా అని ఓ చిన్నారిని అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

లోక్ అదాలత్‌లో 98 కేసుల పరిష్కారం

సూళ్లూరుపేట, జూలై 5 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 98 కేసులు పరిష్కారం అయ్యినట్లు న్యాయమూర్తి పి.సంయుక్త తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సమస్యలకు పరిష్కారం ఉంటుందన్నారు. కూర్చోని చర్చించుకుని పరిష్కరించుకుంటే ఎంత పెద్ద సమస్యనైన సులువుగా పరిష్కరించుకోవచ్చునన్నారు. చిన్నపాటి వివాదాలకు కూడా కోర్టులు చుట్టి తిరిగి జీవితాలను నాశనం చేసుకోవద్దనని సూచించారు. సివిల్ క్రిమినల్ 65 కేసులు, బ్యాంకు బీఎస్ఎన్ఎల్ కేసులు 33 మొత్తం 98 కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం కార్యదర్శి ధర్మాప్రసాదరావు, సీఐ మురళికృష్ణ, న్యాయవాదులు గణపతి, శ్రీరాముల యాదవ్, కొండలరావు పాల్గొన్నారు.



లోక్ అదాలత్ మాట్లాడుతున్న న్యాయమూర్తి సంయుక్త

నేడు కడగుంటలో 'తొలిఅడుగు'

బాలయపల్లి, జూలై 5 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని కడగుంట పంచాయతీలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు టీడీపీ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం జరుగుతుందని టీడీపీ మండల అధ్యక్షుడు రాయి మస్తాన్‌నాయుడు శనివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ హాజరై ఇంటింటా తిరిగి సంక్షేమ పథకాలను వివరిస్తారన్నారు. టీడీపీ మండల కమిటీ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు, హాజరుకావాలని మస్తాన్‌నాయుడు కోరారు.

పీ-4 విధానంతో పేదరికం లేని రాష్ట్రం

వెంకటగిరి, జులై 5 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చిన స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలను చేరుకొనేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర-2047 నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి ప్రసాద్ రావుతో కలిసి ప్రణాళికలు రూపొందించేందుకు నియోజకవర్గ స్థాయి అధికారులకు ఎమ్మెల్యే రామకృష్ణ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరసింహరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, ఎండీవో గుణశేఖర్‌రెడ్డి, సీఐ రమణ, ఎంపీపీ తనూజారెడ్డి, ఎంపీటీసీలు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


పేదరికంలేని సమాజం కోసం అందరూ పనిచేయాలి

సూళ్లూరుపేట, జూలై 5 (ఆంధ్రజ్యోతి): పేదరికం లేని సమాజం కోసం ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన సూళ్లూరుపేట నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కమిటీ సమావేశంలో ఆర్డీవో కిరణ్మయి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. పీ-4 ద్వారా గ్రామాలో తక్కువ ఆదాయం కలిగిన పేదలను గుర్తించి వారికి కావాల్సిన సదుపాయాలను కల్పించి పేదరికం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ లక్ష్యంగా పనిచేయాలన్నారు. స్వర్ణాంధ్ర 2047 సాధనకు సూళ్లూరుపేట నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ తయారు చేలయాన్నారు. మన ప్రాంతంలో టూరిజాన్ని మరింత అభివృద్ధి చేస్తే ఎంతో ఉపయోగముంటుందన్నారు. అదే విధంగా పరిశ్రమలు ఉన్నందున అందుకు తగిన విధంగా యువతకు ఉపాధి లభించేలా నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు రవీంద్రనాథ్ రెడ్డి, శరత్‌బాబు, శైలాకుమారి, రాజేంద్ర, హరికృష్ణ, సూళ్లూరుపేట ఎంపీడీవో ఏవీ మురళికృష్ణ, మున్సిపాలిటీ కమిషనర్ చిన్నయ్య తదితరులు ఉన్నారు.

చెంగాళమ్మ హుండీ ఆదాయం రూ.61.71 లక్షలు

సూళ్లూరుపేట, జూలై 5 (ఆంధ్రజ్యోతి): చెంగాళమ్మ ఆలయ హుండీ ఆదాయాన్ని శనివారం దేవదాయ శాఖ ఆధ్వర్యంలో లెక్కించారు. 103 రోజులకుగాను మొత్తం రూ.61,71, 477 నగదు వచ్చింది. 35 గ్రాముల బంగారు, 130 గ్రాముల వెండి, విదేశీ కరెన్సీ యుఎస్ఏ డాలర్స్ 10, సింగపూర్ డాలర్స్ 5, మలేషియా రింగట్స్ 10, సౌదీ రియాల్స్ 1 కానుకల రూపంలో వచ్చాయని సహాయ కమిషనర్ ప్రసన్న లక్ష్మీ తెలిపారు. దేవదాయశాఖా అధికారి కె.నవీన్ కుమార్, మెప్మా సిబ్బంది, పోలీసులు, విశ్రాంత బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

వైభవంగా జగన్నాథ రథయాత్ర



జగన్నాథ, బలదేవ, సుభద్ర విగ్రహాలకు పూజలు చేస్తున్న ఇస్కాన్‌ప్రతినిధి



పురవీధుల్లో రథాన్ని లాగుతున్న భక్తులు



కోలాటం ఆడుతున్న భక్తులు

గూడూరు, జూలై 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో శనివారం నెల్లూరుకు చెందిన అంతర్జాతీయ శ్రీకృష్ణచైతన్య సంఘం(ఇస్కాన్) ఆధ్వర్యంలో వైభవంగా జగన్నాథ రథయాత్రను నిర్వహించారు. శనివారం సాయంత్రం స్థానిక సొసైటీ కాలనీలోని నారాయణమ్మ గుడి వద్ద నుంచి పూజలు నిర్వహించి రథయాత్రను ప్రారంభించారు. జగన్నాథ, బలదేవ, సుభద్రలను ప్రత్యేకంగా అలంకరించి రథంలో ఉంచి పూజలు చేశారు. రథాన్ని లాగేందుకు భక్తులు అధికసంఖ్యలో హాజరై రథాన్ని లాగి మొక్కులు తీర్చుకున్నారు. రథయాత్ర ముందు కోలాటాలు ఆడుతూ, భజనలు చేస్తూ, నృత్యాలు చేస్తూ, కీర్తనలు ఆలపిస్తూ ముందుకు సాగారు. శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రథయాత్ర సాగే రోడ్లపై భక్తులు పెద్దఎత్తున రంగవల్లులను తీర్చిదిద్దారు. స్థానిక నారాయణమ్మ గుడి నుంచి ఐసీఎస్‌రోడ్డు, కోనేటిమిట్ట, సంగం థియేటర్, గాంధీబొమ్మ, బనిగిసాహెబ్‌పేట, సుందర్‌మహల్ రోడ్డు, రైల్వేస్టేషన్, టవర్‌క్లాక్, రాజావీధి, కుమ్మరవీధుల మీదుగా రథయాత్ర సాగి డీఎస్ఆర్ కమ్యూనిటీహాలుకు చేరుకుని ముగిసింది. పలు కూడళ్లల్లో స్వచ్ఛంద సంస్థలు, భక్తులు ప్రసాదాలు, మంచినీళ్లు, మజ్జిగ ప్యాకెట్లను భక్తులకు అందజేశారు. భక్తుల హరేరామ, హరేకృష్ణ నామ స్మరణలతో పట్టణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులతోపాటు పట్టణ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.